ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts
సంపుటి - 02 సంచిక -111 పేజీలు - 08 వెల - 03/- శనివారం 2 ఆగస్టు 2025





## 2028 డిసెంబర్ నాటికి
# స్టీల్ ప్లాంట్ పూర్తి

- రూ.3,800 కోట్లతో హంద్రీనీవా పనులు చేపట్టాం
- త్వరలోనే కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు
- 2028 డిసెంబర్ నాటికి స్టీల్ ప్లాంట్ తొలిదశ పూర్తి
- దేశంలో అత్యధికంగా పెన్షన్లు ఇస్తున్నది మన రాష్ట్రమే
- గూడెం చెరువులో పెన్షన్లు అందచేసిన సిఎం చంద్రబాబు

**కడప,ఆగస్టు 01 (రిపబ్లిక్ న్యూస్)::** హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు చేపట్టామని ఏపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఆలోచన నుంచే రాయలసీమకు సాగునీటి ప్రాజెక్టులు నిర్మించబడ్డాయని అన్నారు. వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం లోని గూడెం చెరువులో చేనేత కార్మికురాలు అలివేలమ్మ ఇంటికి వెళ్లి ఆమెకు సీఎం పింఛను అందజేశారు. కుటుంబసభ్యులతో మాట్లాడి వారి బాగోగులు తెలుసుకున్నారు. అనంతరం ప్రజావేదిక వరకు సీఎం ఆటోలో వెళ్లారు. అక్కడ నిర్వహించిన సభలో చంద్రబాబు మాట్లాడారు. రూ.3,800 కోట్లతో హంద్రీవా పనులు చేపట్టామని, త్వరలోనే హంద్రీనీవా పనులు పూర్తి చేసి చెరువులన్నీ నింపుతాం అని తెలియజేశారు. సముద్రంలోకి వెళ్లే నీటిని వాడుకుంటే కరువు అనేదే ఉండదని, రాయలసీమకు పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఉపాధి కోసం యువత వేరే ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం రాకూడదని, త్వరలోనే కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు జరుగుతాయని హామీ ఇచ్చారు. 2028 డిసెంబర్ నాటికి స్టీల్ ప్లాంట్ తొలిదశ పనులు పూర్తి మిగతా2లో...

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు
# షెడ్యూల్ విడుదల

- 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ
- నామినేషన్లు దాఖలుకు ఆగస్టు 21 చివరితేదీ
- సెప్టెంబర్ 9న ఎన్నిక...అదేరోజు ఫలితం ప్రకటన




**న్యూఢిల్లీ,ఆగస్టు 01 (రిపబ్లిక్ న్యూస్):** జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీగా ఉన్న ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల సంఘం కసరత్తు మొదలు పెట్టింది. నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. సెప్టెంబర్ 9న ఆ ఎన్నిక జరగనుందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా మిగతా2లో...

## ఎన్నికల అక్రమాలపై అణుబాంబు లాంటి
# ఆధారాలు



**ఇసిపై విపక్షనేత రాహుల్ గాంధీ విమర్శలు**

**న్యూఢిల్లీ,ఆగస్టు 01 (రిపబ్లిక్ న్యూస్):** ఎన్నికల సంఘంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సంఘం ఓట్లను చోరీ చేస్తోందని ఆయన ఆరోపించారు. ఆ అక్రమాలకు సంబంధించి పూర్తి ఆధారాలు న్నాయని అన్నారు. ఈ ఓట్ల చోరీ అక్రమాలను తీవ్రంగా పరిగణిస్తున్నామని.. బిజెపి కోసం ఇసి ఓట్లను మిగతా2లో...

## జాతీయ ఉత్తమ చలనచిత్ర
# అవార్డుల ప్రకటన



- ఉత్తమ చిత్రంగా '12 త్ ఫెయిల్'కి అవార్డు
- ఉత్తమ నటులుగా షారుక్ ఖాన్, విక్రాంత్ మస్సే
- ఉత్తమ నటిగా రాణీ ముఖర్జీ
- ఉత్తమ తెలుగు చిత్రంగా భగవంత్ కేసరి
- బలగం పాటకు ఉత్తమ గేయరచయిత అవార్డు

**న్యూఢిల్లీ,ఆగస్టు 01 (రిపబ్లిక్ న్యూస్):** 2023 స.రానికి సంబంధించిన 71వ జాతీయ చలన చిత్ర అవార్డులను కేంద్రం ప్రకటించింది. ఈ అవార్డుల జ్యూరీ కమిటీ- శుక్రవారం కేంద్ర సమాచారం, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు నివేదికను అందజేసింది. మొత్తం 15 విభాగాల్లో అవార్డులను జ్యూరీ ప్రకటించింది. ఇక జాతీయ ఉత్తమ చిత్రంగా '12 త్ ఫెయిల్'కు అవార్డు దక్కింది. జాతీయ ఉత్తమ నటుడి అవార్డును ఇద్దరు నటులు పంచు కోవడం విశేషం. షారుక్ ఖాన్ (జవాన్), విక్రాంత్ మస్సే (12క్లాస్ ఫెయిల్)లు ఉత్తమ నటుడి అవార్డుకు ఎంపికయ్యారు. ఉత్తమ నటిగా రాణీ ముఖర్జీ (మిస్సెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే - హిందీ) అవార్డుకు ఎంపికైంది. ఉత్తమ దర్శకుడి అవార్డు 'ది కేరళ స్టోరీ' మిగతా2లో...

# గౌహతిలో శ్రీవారి ఆలయ నిర్మాణం
## సిఎం శర్మతో టిటిడి ఛైర్మన్ భేటీ



**తిరుమల,ఆగస్టు 01 (రిపబ్లిక్ న్యూస్):** అస్సాం రాజధాని గౌహతిలో శ్రీవారి ఆలయం నిర్మించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు చేపట్టింది. ఈ మేరకు అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మతో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు శుక్రవారం భేటీ-అయ్యారు. గువాహటిలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి సంబంధించి పలు కీలక అంశాలపై సీఎంతో తితిదే ఛైర్మన్ చర్చించారు. ఆలయ నిర్మాణానికి మిగతా2లో...

# ఏపీ పోలీస్ కానిస్టేబుల్ తుది ఫలితాల విడుదల

- ఫలితాలను విడుదల చేసిన హెూం మంత్రి అనిత, ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా
- ఏపీ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఫలితాలు
- ఈ రిక్రూట్‌మెంట్‌లో భాగంగా 6,100 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ



ఏపీలో పోలీసు కానిస్టేబుల్ నియామకాల తుది ఫలితాలు విడుదలయ్యాయి. రాష్ట్ర హెూం మంత్రి అనిత, ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఉదయం మంగళగిరిలోని డీజీపీ కార్యాలయంలో ఫలితాలను విడుదల చేశారు. ఏపీ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ https://slprb.ap.gov.in%/లో ఫలితాలను అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. ఇక, ఈ ఫలితాల్లో గండి నానాజి 168 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచినట్లు అధికారులు ప్రకటించారు. అలాగే జి.రమ్య మాధురి 159 మార్కులతో రెండో స్థానం, మెరుగు అచ్యుతారావు 144.5 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు. ఈ రిక్రూట్‌మెంట్ ద్వారా 6,100 కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేయనున్నారు.




## రాహుల్‌ది భారత్ వ్యతిరేక భాష

- ఎవరిమెప్పుకోసం ఈ విపరీత వ్యాఖ్యలు
- రాహుల్ తీరుపై మండిపడ్డ కేంద్రమంత్రి కిరణ్ రిజిజు




## గుజరాత్‌లో పర్యటించిన ఒమర్ అబ్దుల్లా

# జగన్‌ను ఆపటం మీ తరం కాదు

- హోంమంత్రి శాంతిభద్రతలు చూసుకోవాలి
- విమర్శలు చేస్తూ కూర్చుంటే ఎలా..?
- మాజీమంత్రి, వైకాపా నేత అంబటి విమర్శలు



**అమరావతి,,ఆగస్టు 01 (రిపబ్లిక్ న్యూస్):** ఇచ్చిన హామీల పక్రియ సంగతి మర్చిపోయి జగన్ కట్టడి కోసం పనిచేస్తున్నారని, 164 సీట్లు తెచ్చుకుని మంచి పాలన చేయాల్సిన మీరు జగన్ నామ జపం చేస్తున్నారని వైసీపీనేత, మాజీమంత్రి అంబటి రాంబాబు విమర్శించారు.. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. .. చిట్టి నాయుడు దెబ్బకు చంద్రబాబు బుర్ర కూడా పోయిందన్నారు.. జగన్ ను ఆపటం మీ తరం కాదు.. జగన్ వస్తే విపరీతంగా జనం వస్తున్నారని మీరే ప్రచారం చేస్తున్నారు.. లా అండ్ ఆర్డర్ చూసుకోవాల్సిన హోం మంత్రి ఆ పని చేయటం లేదు.. హోం మంత్రి జగన్ విషయాలు మాట్లాడటం, తిట్టే కార్యక్రమాలు మాత్రమే చేస్తుందని రాంబాబు ఫైర్ అయ్యారు.. తల్లి, చెల్లి వాటాల గురించి చెప్తుంది.. మీ కుటుంబం గురించి మాకు తెలియదా అని రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. మీరు ఇష్టానుసారం పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారు.. రాజధాని, పోలవరం నిర్మాణం సంగతి మర్చి పోయారని

# ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

(మొదటి పేజీ తరువాయి)

చేయడంతో ఈ ప్రక్రియ అనివార్యమైంది. పార్లమెంటు- వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ధన్‌ఖడ్ తన పదవిని వీడారు. ఈ నేపథ్యంలో ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. దీనిపై 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయనుంది. నామినేషన్ల దాఖలుకు చివరితేదీ ఆగస్టు 21గా ప్రకటించింది. పోలింగ్ తేదీ నాడే అంటే సెప్టెంబర్ 9నే ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి ఎన్డీయే కూటమి.. ఎవరిని ఎంపిక చేస్తుందన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రేసులో పలువురి పేర్లు తెర పైకి వచ్చాయి. బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్, జేడీయూ నేత హరివంశ్ నారాయణ్ సింగ్, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సహా పలువురు నేతల పేర్లు ఉప రాష్ట్రపతి రేసులో ఉన్న సంగతి తెలిసిందే. పార్టీ సిద్ధాంతాలు, భావజాలానికి అనుగుణంగా వ్యవహరించే నేతకు భాజపా ఆ పదవిని అప్పగిస్తుందని సమాచారం. ఇదిలావుంటే ఆరోగ్యపరమైన కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు లేఖ పంపారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే వైదొలిగారు. 74 ఏళ్ల ధన్‌ఖడ్ తర్వాత ఉప రాష్ట్రపతిగా ఎవరిని ఎన్నుకుంటారనే అంశంపై ఆసక్తి నెలకొంది. ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786గా ఉంది. మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మరోవైపు విపక్ష కూటమికి లోక్‌సభలో 234 మంది సభ్యులు, రాజ్యసభలో 79 మంది సభ్యుల బలముంది. మొత్తంగా ఎన్డీయేకు 422 మంది, విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు. ఇలా ఉభయ సభల్లో మెజారిటీ లేనప్పటికీ ఉప రాష్ట్రపతి ఎన్నికలో పోటీ చేసేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

# ఎన్నికల అక్రమాలపై అణుబాంబు లాంటి ఆధారాలు

(మొదటి పేజీ తరువాయి)

చోరీ చేస్తోందని మండిపడ్డారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో, లోక్‌సభ ఎన్నికల్లో, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని ధ్వజమెత్తారు. మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో కొత్తగా కోటి ఓట్లు చేర్చారని పేర్కొన్నారు. ఇసి అక్రమాలపై ఆరు నెలలపాటు దర్యాప్తు చేశామన్నారు. అణుబాంబు లాంటి ఆధారాలు తమ వద్ద ఉన్నాయని.. ఆ అణుబాంబు పేలితే ఎన్నికల సంఘమే ఉండదని హెచ్చరించారు. ఇసిలో అక్రమాలకు పాల్పడిన ఏ స్థాయి అధికారినైనా, ఒకవేళ రిటైరైనా వదిలి పెట్టామని స్పష్టం చేశారు.

# గౌహతిలో శ్రీవారి ఆలయ నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని ముఖ్యమంత్రిని ఆయన కోరారు. దీనికి స్పందించిన సీఎం హిమంత.. ఐదు ఎకరాల స్థలంతోపాటు ప్రభుత్వం నుంచి అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించారు. తమ రాష్ట్ర రాజధానిలో తిరుమల శ్రీవారి అద్భుతమైన ఆలయం నిర్మించాలని తితిదే నిర్ణయం తీసుకోవడం ఎంతో గొప్పగా భావిస్తున్నట్లు సీఎం అన్నారు. తితిదే ఆధ్వర్యంలో నిర్మించబోయే శ్రీవారి ఆలయం ద్వారా హిందూధర్మ పరిరక్షణ, సంప్రదాయాలు, హిందుత్వ భావజాలాన్ని విస్తృతంగా ప్రచారం చేసేందుకు దోహదపడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

# గుజరాత్‌లో పర్యటించిన ఒమర్ అబ్దుల్లా

## ఈ పర్యటన ఐకమత్యాన్ని చాటిందన్న ప్రధాని

**న్యూఢిల్లీ,ఆగస్టు 01 (రిపబ్లిక్ న్యూస్):** జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ఇటీవల గుజరాత్‌లో టూర్ చేశారు. ఈ నేపథ్యంలో సీఎం ఒమర్ అబ్దుల్లా.. సబర్మతి రివర్‌ఫ్రంట్ తో పాటు- స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ సందర్శించారు. అక్కడ దిగిన ఫోటోలను తన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆ ఫోటోలపై ప్రధాని మోదీ రియాక్ట్ అయ్యారు. సబర్మతి, స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ వద్ద జమ్మూకశ్మీర్ సీఎం టూర్ చేయడం సంతోషకరమని ప్రధాని అన్నారు. అబ్దుల్లా పర్యటన ఐకమత్యాన్ని చాటుతుందన్నారు. భారతీయులు ఇతర ప్రాంతాల్లో టూర్ చేసేందుకు ఈ ఘటన ఇన్స్‌పిరేషన్‌గా నిలుస్తుందన్నారు. జమ్మూకశ్మీర్‌కు పర్యాటకం కీలకమైంది. ఇటీవల పెహల్గామ్ దాడితో ఆ రాష్ట్ర ఆదాయం తగ్గింది. ఆ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ఉద్దేశంతో సీఎం అబ్దుల్లా.. పర్యాటకుల్ని ఆకర్షించేందుకు గుజరాత్ టూర్ చేపట్టారు. ప్రధాని మోదీ తన ఫోటోలపై రియాక్ట్ కావడంతో.. సీఎం ఒమర్ అబ్దుల్లా దానికి కౌంటర్ పోస్టు చేశారు. ట్రావెల్ చేయడం వల్ల మన హద్దులు, మనసులు విస్తరిస్తాయి ప్రధాని గారు అంటూ పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో టూరిజం కీలకమైందని, లక్షల మందికి ఆదాయం అదే అన్నారు. అందుకే మా రాష్ట్రానికి వచ్చేలా భారతీయ పర్యాటకుల్ని ఆకట్టు-కునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఓ టూరిజం ఈవెంట్‌లో పాల్గొనేందుకు వెళ్లిన సీఎం అబ్దుల్లా .. సబర్మతి రివర్ ఫ్రంట్ వద్ద మార్నింగ్ రన్ చేశారు. చాలా అందమైన ప్రదేశంలో వాకింగ్ చేసినట్లు- అబ్దుల్లా పేర్కొన్నారు. అటల్ ఫూట్ బ్రిడ్జ్ మీద కూడా రన్ చేసినట్లు- ఆయన చెప్పారు. తన పర్యటన సందర్భంగా గుజరాతీ టూర్ ఆపరేటర్లు, ట్రావెల్ పరిశ్రమ వాటాదారులతో ఆయన చర్చించారు. వారిలో విశ్వాసాన్ని నింపే ప్రయత్నం చేశారు.

# సినారె పురస్కారానికి మెట్టుపల్లి జాతీయ సాహిత్య పరిషత్ పూర్వ అధ్యక్షులు అధ్యాపకులు ప్రమోద్ కుమార్ ఎంపిక



**మెట్పల్లి ఆగస్టు 1,( రిపబ్లిక్ న్యూస్)** మెట్టుపల్లి ప్రభుత్వ పాఠశాల, కళాశాల విద్యను అభ్యసించి ఇక్కడి జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులుగా సాహితీవేత్తలుగా అనుబంధాన్ని పెంచుకొని ఇక్కడి సాహితీవేత్తల నాలుకలపై ఎప్పుడు మెదిలే డాక్టర్ తత్వాది ప్రమోద్ కుమార్ ప్రస్తుతం జగిత్యాల లోని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తూ తెలుగు సాహిత్యంలో రచనలు చేస్తూ కన్నడ అనువాద కథలు, చతుర, విపుల, ఆంధ్రజ్యోతి ,స్రవంతి మొదలైన పత్రికలలో ప్రచురితమయ్యాయి... ఆయన సాహితీ సేవకుగాను ఆగస్టు మూడవ తేదీన హైదరాబాద్ లోని మహాకవి సినారే సాహిత్య అవార్డును సినారే కళాపీఠం వారు ప్రకటించడం పట్ల మెట్టుపల్లి జాతీయ సాహిత్య పరిషత్ సభ్యులు అభినందనలు తెలియజేశారు .ఇందులో భాగంగా అధ్యక్షులు నంబి రాజేందర్ శర్మ మాట్లాడుతూ సోదరుడు ప్రమోద్ కుమార్ ఇంతింతై వటుడింతై అన్నట్లు చిన్నతనం నుండి సాహిత్యం పట్ల మక్కువను పెంచుకొని తెలుగు సాహిత్యంలో పి.హెచ్డీ చేసి డాక్టరేటరు పొంది అనన్య కీర్తిని సంపాదించారని ఎంత ఎదిగినా ఒదిగి ఉండే లక్షణం వారిది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మర్రి భాస్కర్ .కోశాధికారి గుంటుక అశోక్. గౌరవ అధ్యక్షులు మట్టెల గంగాధర్. ఉపాధ్యక్షులు గుర్రాల మాధవ్ .శివానంద్ .సభ్యులు నవీన్ కుమార్ .మనోజ్ కుమార్. సోప్పరి శ్రీనివాస్. శాస్త్రి. పసునూరి శ్రీనివాస్. నరసింహ చారి. బాస మంజుల .భూలక్ష్మి ..భాగ్యలక్ష్మి. మొదలైన సాహితీవేత్తలు ప్రమోద్ కుమార్ గారిని అభినందించారు.

# 2028 డిసెంబర్ నాటికి స్టీల్ ప్లాంట్‌పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

చేస్తామని, రేపు అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభిస్తున్నామని అన్నారు. ఎపి రూ. 14 వేలు, కేంద్రం రూ. 6 వేలు మొత్తంగా రైతులకు రూ. 20 వేలు ఇవ్వబోతున్నాం అని చంద్రబాబు పేర్కొన్నారు. దేశంలోనే ఎక్కువ పింఛను ఇచ్చే రాష్ట్రం ఏపీ అని సీఎం చంద్రబాబు అన్నారు. అర్హులైన వితంతువులకు సాయం చేస్తున్నామని చెప్పారు. పింఛన్ల విషయంలో మన తర్వాత తెలంగాణ, కేరళ ఉన్నాయన్నారు. పేదలకు సాయం చేస్తే కలిగే తృప్తి మరిదేంట్లోనూ రాదని చెప్పారు. ఈ సందర్భంగా జగన్, వైకాపా నేతల తీరుపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య జరిగితే మాపై విషం చిమ్మారు. అనేక మాటలు మారుస్తూ నాపై అభాండాలు వేసి అసత్యాలు రాశారు. మహిళా ఎమ్మెల్యేపైనా దూషణలకు దిగుతున్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి గురించి ఇష్టానుసారంగా నోరుపారేసుకున్న వ్యక్తిని మందలించాల్సింది పోయి ఇంకా రెచ్చగొట్టేలా వ్యవహరించిన వ్యక్తి జగన్. పార్టీలో ఎవరైనా తప్పు చేస్తే కట్టడి చేయాలి.. ఖండించాలి. నాయకుడే రెచ్చగొడితే ఇక కిందిస్థాయి నేతలు ఇష్టారాజ్యంగా మాట్లాడతారు. ప్రతిచోటా డ్రోన్లు పర్యవేక్షిస్తున్నాయి.. జాగ్రత్తగా ఉండాలి. మభ్యపెట్టి, మోసం చేసి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే చర్యలు తప్పవు. సాక్షి పత్రికలో వచ్చిందని నమ్మితే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్లేనని అన్నారు. కడప స్టీల్‌ప్లాంట్ పనులు ప్రారంభమయ్యాయి. 2028 డిసెంబర్ నాటికి తొలి దశ పనులను పూర్తిచేయాలని స్పష్టంగా ఆదేశాలిచ్చా. స్టీల్‌ప్లాంట్‌తో జమ్మలమడుగు ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. మంచి కార్యక్రమాన్ని చెడగొట్టడం.. పడగొట్టడం ఈజీ.. నిలబెట్టడమే కష్టం. వైకాపా హయాంలో ఐదేళ్ల పాటు- విధ్వంసం చేశారు.. కేంద్ర పథకాలను నిలిపివేశారు. తల్లికి వందనం హామీని నిలబెట్టుకున్నాం.. ఏడుగురు పిల్లలున్నా ఇచ్చాం. అమెరికాకు గ్రాండ్ క్యానియన్‌లా మనకు గండికోట ఉంది. దాన్ని ఆకర్షణీయ ప్రాంతంగా తయారు చేస్తాం. అక్కడ రూ.85కోట్లతో పనులు ప్రారంభిస్తాం. శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు- చేస్తాం. గతంలో గండికోట ప్రాజెక్టును ఎన్టీఆర్ ప్రారంభిస్తే నేను పూర్తిచేశా. హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు చేపట్టాం. 2024 ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పదికి ఏడు సీట్లు గెలిచాం. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పదికి పది సీట్లు- గెలిపించేందుకు ఇక్కడి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చంద్రబాబు అన్నారు. మంత్రి సవిత, ఎ÷-మెల్యేలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జాతీయ ఉత్తమ చలనచిత్ర అవార్డుల ప్రకటన

(మొదటి పేజీ తరువాయి)

డైరెక్టర్ సుదీప్తో సేన్‌ను వరించింది.జాతీయ అవార్డుల్లో తెలుగు సినిమా సత్తా చాటింది. ఉత్తమ తెలుగు చిత్రంగా ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరీ'కి అవార్డు దక్కడం విశేషం. ఉత్తమ యాక్షన్ (స్టంట్ కొరియోగ్రఫీ)లో హన్-మాన్ చిత్రం అవార్డు అందుకోగా.. ఉత్తమ గేయ రచయితగా కాసర్ల శ్యామ్ (బలగం) అవార్డు దక్కించుకున్నాడు. ఇక హన్-మాన్ చిత్రానికి యాక్షన్ డైరెక్టర్స్‌గా నందు, పృథ్వీ పని చేశారు. బలగం సినిమాలోని ఊరు పల్లెటూరు సాంగ్‌కు జాతీయ అవార్డు దక్కింది. ఇక ఉత్తమ స్క్రీన్ ప్లే అవార్డును సాయి రాజేశ్ , నీలమ్ (బేబీ తెలుగు), రామ్ కుమార్, బాలకృష్ణన్ (పార్కింగ్ - తమిళం) అందుకున్నారు. ఉత్తమ నేపథ్య గాయకుడు పీవీయన్‌యస్ రోహిత్ (బేబీ), ఉత్తమ బాల నటు-డు/నటి అవార్డును సుకృతి వేణి (సుకుమార్ కుమార్తె - గాంధీ తాత చెట్టు- - తెలుగు), కబీర్ కందరే (జిప్సీ మరాఠీ), త్రిష, శ్రీనివాస్, భార్గవ్ (నాల్ 2- మరాఠీ) అందుకోవడం విశేషం. భగవంత్ కేసరి' అవార్డు దక్కించుకుంది. ఆ చిత్రంలో హీరోగా నటించిన నందమూరి బాలకృష్ణ ఈ పురస్కారంపై స్పందించారు. భగవంత్ కేసరి' 71వ జాతీయ చలన చిత్ర పురస్కారాల్లో ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపికవడం ఎంతో గర్వకారణం. ఈ గౌరవం మా చిత్ర బృందానికే చెందుతుంది. నిర్మాతలు సాహు గారపాటి, హరీశ్ పెద్ది, ఈ కథను అద్భుతంగా ఆవిష్క రించిన దర్శకుడు అనిల్ రావిపూడి, నటులు, సాంకే తిక నిపుణులు.. ఇలా అందరి కృషి వల్లే ఈ విజయం సాధ్యమైంది. జాతీయ అవార్డుల జ్యూరీకి నా హృద యపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. ఇతర విజేతలకు అభినందనలు. వారి ప్రతిభ భారతీయ సినీ రంగాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తుంది. ఈ గుర్తింపు మాకు మరింత స్ఫూర్తినిస్తూ.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల హృదయాలను తాకే శక్తిమంతమైన కథలను అందించాలన్న మా తపనను రెట్టింపు చేస్తోందని పేర్కొన్నారు. మా సినిమా 'హను-మాన్' రెండు కేటగిరీల్లో (యానిమేషన్- వీఎఫ్ఎక్స్, యాక్షన్ కొరియోగ్రఫీ) అవార్డులు దక్కించుకోవడం ఆనందంగా ఉంది. వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్ వెంకట్‌కుమార్, స్టంట్ మాస్టర్స్ నందు, పృథ్వీలకు శుభాకాంక్షలు అంటూ దర్శకుడు ప్రశాంత్ వర్మ తెలిపా రు. ముఖ్యమైన విభాగాల్లో (బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ మేల్ సింగ్) 'బేబీ' సినిమా అవార్డులు దక్కించుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఇది నా కెరీర్‌కు కీలకం. ఎందుకంటే స్క్రీన్ ప్లేకు పురస్కారం దక్కడం మామూలు విషయం కాదు. నిర్మాత ఎస్కేఎన్ నన్ను నమ్మకపోతే ఈ సినిమా సాధ్యమై ఉండేది కాదని దర్శకుడు సాయి రాజేశ్ అన్నారు.

# జగన్‌ను ఆపటం మీ తరం కాదు

(మొదటి పేజీ తరువాయి)

మండిపడ్డారు.. తమ మంత్రి వర్గంలో ఉన్నవాళ్ళు జైళ్లకు పంపుతు న్నారు.. అయితే ఏమవుతుంది.. రేపు మావాళ్ళు అధికారంలోకి వచ్చాక మా వాళ్ళు ఇదే చేయమంటారు కదా..? అన్నారు.. కొంతమంది ఐపీఎస్ అధికారులపై టీ-డీపీ అధికారంలోకి అక్రమ కేసులు పెట్టిందని.. మీరేమీ అతీతులు కాదన్నారు. రాజకీయంగా మమ్మల్ని అణగ దొక్కాలని చూస్తే ఊరుకునేది లేదని.. నిబం ధనల ప్రకారం పనిచేయాలని సూచించారు.. లోకేష్ ఇప్పుడు హై క్యాష్.. అధికారం మూన్నాళ్ళ ముచ్చట అని తెలుసుకోవాలన్నారు.. ప్రసన్న కుమార్ రెడ్డి ఒక మహిళను ఇష్టానుసారం మాట్లాడారని మీ అభియోగం.. ఆయన మీద కేసులు పెట్టారు కదా.. ఎందుకు దాడి చేశారు.. మా నాయకుడ్ని మేం పరమర్శకు తప్పేంటి. వాళ్ళు నేరారోపణ చేయబడిన వ్యక్తులు తప్ప నేరస్తులు కాదు.. ఆ లెక్కకు వస్తే చంద్రబాబు కూడా జైల్లో ఉన్నారు.. చిట్టినాయుడు పిట్ట కథలు గతంలో పర్యటనల సందర్భంగా చాలా విన్నాం.. ఈశ్వర్ కు వీళ్లకు జరిగిన లావాదేవీలపై సెటిల్మెంట్ కోసం సింగపూర్ వెళ్ళారు.. డౌట్ ఉంటే కనుక్కోవాలి.. డిస్టిల్లరి కంపెనీ లు ఏమి కొనుక్కుంటే ఎవరికి సంబంధం.. కట్టు-కదలతో వైసీపీ వాళ్లను వేధిస్తున్నారు.. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి జైలులో ఉన్న సమయంలో ప్రజాధారణకు ఇప్పుడు ఉన్న ప్రజాదరణకు చాలా తేడా ఉంది.. జగన్ పర్యటనల సమయంలో జనం వచ్చిన విజువల్స్ చూపించాల్సిన అవసరం లేదు.. విజువల్స్ మార్ఫింగ్ చేయాల్సిన దుస్తితి మాకు లేదు.. జనం రాకపోతే అసలు లాఠీఛార్జ్ ఎందుకు చేశారు.. హోం మంత్రి గారు సమాధానం చెప్పాలి.. వాళ్ళు ఎంత కట్టడి చేస్తే అంత జనం వస్తున్నారు.. చంద్రబాబు మా తోకలు కట్ చేయటం కాదు.. మా తోకలు జనం కట్ చేశారు.. మీ తోకలు కట్ చేయకుండా చూసుకోండి.. మీరు ఎన్ని ప్రయత్నాలు చేసినా జగన్ మీద ఎన్ని మాటలు చెప్పినా నమ్మరు.. గతంలో వైఎస్ మీద ఇప్పుడు జగన్ మీద వ్యక్తిత్వ హననం చేయాలని చూస్తున్నారు.. టీ-డీపీ హయాంలో మామీద పెట్టిన కేసులు ఒక్కటి నిలబడ్డా నన్ను అడగండి.. ఒక్క కేసు కూడా నిలబడదు.. అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.

# రాహుల్‌ది భారత్ వ్యతిరేక భాష

## ఎవరిమెప్పుకోసం ఈ విపరీత వ్యాఖ్యలు

## రాహుల్ తీరుపై మండిపడ్డ కేంద్రమంత్రి కిరణ్ రిజిజు

**న్యూఢిల్లీ,ఆగస్టు 01 (రిపబ్లిక్ న్యూస్):** రాహుల్ భారత్ వ్యతిరేక భాషను ఉపయోగించి ఎన్నికల సంస్థను కించపరిచారని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. దేశ ఆర్థిక స్థితిని 'డెడ్ ఎకానమీ'గా అభివర్ణించడాన్ని ప్రతిపక్ష సభ్యులే వ్యతిరేకిస్తున్నారన్నారు. ఆయన ఎవరి మెప్పు కోసం ఇలాంటి విపరీత వ్యాఖ్యలు చేస్తున్నారో తెలియదని అన్నారు. భాజపా కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని.. దాన్ని రుజువు చేసేందుకు తమ వద్ద అణు బాంబు లాంటి ఆధారాలున్నాయని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కిరణ్ రిజిజు తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్షంలోని నాయకులే రాహుల్ ఉపయోగించిన భాషను వ్యతిరేకిస్తున్నారు. దేశ ఆర్థిక స్థితిని డెడ్ ఎకానమీగా మీరెలా చెప్పగలరని ప్రశ్నిస్తున్నారు. రాహుల్ చిన్న పిల్లాడు కాదని, ప్రతిపక్షనాయకుడి హోదాకు తగ్గట్టుగా వ్యవహరించాలని రిజిజు సూచించారు. అధికారులను బెదిరించడం, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడటం సరికాదన్నారు. ఉద్దేశపూర్వకంగా పార్లమెంటు కార్యకలాపాలను అడ్డుకోవడం వల్ల అంతిమంగా ఓడిపోయేది ప్రతిపక్ష ఎంపీలే అని రిజిజు వ్యాఖ్యానించారు. 'ప్రతిపక్షం సభను పనిచేయనివ్వడం లేదు. ప్రజల సమస్యలను లేవనెత్తలేని ఎంపీలకు అధిక నష్టం జరుగుతుందని అన్నారు. చర్చలు పార్లమెంటరీ నియమాల ప్రకారం జరగాలని లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ-ఛైర్మన్ ఇద్దరూ స్పష్టం చేశారని రిజిజు అన్నారు.ప్రతిపక్ష నేత దేశానికి హాని కలిగించే ప్రమాదకరమైన ఆట ఆడుతున్నారని మండిపడ్డారు.





# ప్రజాసేవే కూటమి ప్రభుత్వ ధ్యేయం సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి కార్యక్రమలో పాల్గొన్న ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి మంత్రి జనార్ధన్ రెడ్డి





**బైరెడ్డిపల్లి మండల ప్రతినిధి,ఆగస్టు 1 రిపబ్లిక్ న్యూస్!**బైరెడ్డిపల్లి గ్రామపంచాయతీ నందు సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి కార్యక్రమంలో భాగంగా ఎంఎల్ఏ అమర్నాథ్ రెడ్డి మరియు రోడ్డు మరియు భవనాల శాఖ మంత్రి జనార్ధన్ రెడ్డి మండల ప్రజలతో మమేకమై తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి సూపర్ సిక్స్ పథకాల గురించి సవివరంగా ప్రజలకు తెలియజేశారు. పెన్షన్ల ఒకటవ తేదిన అందరికీ పంచుతున్నమన్నారు,మన గౌరవ ముఖ్యమంత్రి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను తీసుకెళ్లే విధంగా ప్రత్యేక ప్రణాళికలను రూపొందించారన్నారు,కూటమి ప్రభుత్వం ప్రతిఒక్క కుటుంబానికి విద్య,వైద్యం, ఉపాధి అందేవిధంగా చొరవ చూపిస్తుందన్నారు,ఆగస్టు 15వ తేది నుండి ఉచిత బస్సు ప్రయాణాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభిస్తాం అని ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బైరెడ్డి పల్లి తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు కిషోర్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం శెట్టి,యూత్ లీడర్ ఆలూరు రాజేష్,మండల నాయకులు మరియు బూత్ కన్వీనర్లు,కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888
శనివారం 2 ఆగస్టు 2025

# దక్షిణ మధ్య రైల్వే స్టేషన్ అభివృద్ధికి కృషి చేయాలి

## దక్షిణ మధ్య రైల్వే సభ్యుల సమావేశం లో బోసారే గణేష్ పాటిల్

**ఆదిలాబాద్ జిల్లా న్యూస్ బ్యూరో (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**



హైదరాబాదులో జరిగిన దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిఆర్ఎం చైర్మన్ లోకేష్ విష్ణోయ్, డీసీఎం సెక్రటరీ అనిరుధ్ పామర్. పాల్గొన్నారు ఈ సమావేశంలో అదిలాబాద్ నుండి దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యులు గణేష్ పాటిల్ మాట్లాడుతూ డి ఆర్ ఎం మరియు డి సి ఎం తో చర్చించి అదిలాబాద్ రైల్వే స్టేషన్ లో గల అభివృద్ధి పనులను మరియు ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా తిరుపతి నుండి అకోలా వెళ్లే రైల్వే నంబర్ 07605/606, మరియు కాచిగూడ నుండి భగత్ కోటి 17605/606 వెళ్లే రైలు తెలంగాణలో పుణ్యక్షేత్రమైన బాసర స్టేషన్లో ఆగేలా ప్రయాణికులకు సౌకర్యం కల్పించాలని మరియు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన అమృత్ స్కీం కింద జరిగే రైల్వే పనులను తొందరగా జరిగేలా చర్యలు తీసుకోవాలని దివ్యాంగులకు ప్రత్యేక దృష్టి సాధించి వారికి రిజర్వేషన్ కల్పించాలని దీనికిగాను దివ్యాంగులు ప్రతి ఒక్కరూఉపయోగించుకోవాలని.అదిలాబాద్ జిల్లా రైల్వే మార్గంపై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించి అదిలాబాద్ ఆర్మూర్ మీదుగా పటాన్చెరువు వరకు రైల్వే పనులను గ్రీన్ సిగ్నల్ మరియు 3000 కోట్లతో అదిలాబాద్ నుండి ఆర్మూర్ 137 కిలోమీటర్ల రహదారి పనులను వెంటనే ప్రారంభించాలని డి ఆర్ ఎం గారితో చర్చించడం జరిగింది.

# యోగా రంగంలో డాక్టర్ ముంతాజ్ సేవలు వెలకట్టలేనివి

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 01 (రిపబ్లిక్ న్యూస్)**




యోగ రంగంలో డాక్టర్ ముంతాజ్ బేగం చేస్తున్న సేవలు వెలకట్టలేనిదని జిల్లా ప్రిన్సిపల్ జడ్జ్ కబర్ధి అన్నారు. ఇటీవల ముంతాజ్ బేగం కు జాతీయ స్థాయిలో ఆదియోగ భూషణ్ అవార్డు వచ్చిన నేపథ్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో జ్యుడీషియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ యోగా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న ముంతాజ్ బేగం ఎందరికో ఆదర్శం అన్నారు. ప్రతిరోజు దైనందిక జీవితంలో ప్రతి ఒక్కరు యోగా సాధన తప్పనిసరిగా చేసుకుంటేనే ఆరోగ్యంగా జీవించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ముంతాజ్ బేగం మాట్లాడుతూ జిల్లా న్యాయమూర్తి సూచనల మేరకు ప్రతిరోజు తాను ఉచితంగా యోగ సాధన చేయించేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు.

# కుప్పం ఫ్లై ఓవర్ వద్ద గోరం





**కుప్పం,ఆగస్ట్ 1( రిపబ్లిక్ న్యూస్ ):** కుప్పం టిడిపి ఆఫీసు సమీపంలోని ఫ్లై ఓవర్ వద్ద కాసేపటి క్రితం ప్రమాదం చోటుచేసుకుంది.స్థానికుల వివరాల మేరకు ఫ్లై ఓవర్ నుంచి కిందికి దిగుతున్న ఓ బైక్ ఉన్న పొలం గా రైట్ కు తిప్పడంతో వెనకే వస్తున్న మరొక లారీ ఢీ కొట్టింది. అనంతరం అదే లారీ ఎదురుగా వస్తున్న మరో లారీ ని ఢీ కొట్టింది.ఈ ఘటనలో బైక్ మీద వెళ్తున్న వ్యక్తి స్పాట్లో చనిపోగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు,పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఐసీడీఎస్ పీడీగా ప్రమీల బాధ్యతల స్వీకరణ

**శ్రీ సత్యసాయి, ఆగస్టు 01 (రిపబ్లిక్ న్యూస్):**



జిల్లా ఐసీడీఎస్ పీడీగా ప్రమీల బాధ్యతలు చేపట్టారు. ఏపీపీఎస్సీ ద్వారా ఎంపికైన ఆమె 2008లో సీడీపీఓగా ఉమ్మడి చిత్తూరు జిల్లా సత్యంవేడులో నియమితులయ్యారు. అక్కడి నుంచి నగరి, చంద్రగిరి, అన్నమయ్య జిల్లా పీడీ కార్యాలయం, పుత్తూరులో పని చేశారు.పదోన్నతిపై శ్రీ సత్యసాయి జిల్లా పీడీగా వచ్చారు.కొత్తగా బాధ్యతలు చేపట్టిన పీడీ ప్రమీలను ఆ శాఖ సీనియర్ సీడీపీఓ నాగమల్లేశ్వరి ఆధ్వర్యంలో సీడీపీఓలు ధనలక్ష్మి, రాధిక, ఇతర ప్రాజెక్టుల సీడీపీఓలు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# స్థాయి సంఘ సభ్యులకు నియామక పత్రాలు అందజేత

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 01(రిపబ్లిక్ న్యూస్)**



కర్నూలు నగరపాలక సంస్థ స్థాయి సంఘం ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులకు కమిషనర్ పి.విశ్వనాథ్ నియామక పత్రాలు అందజేశారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో మేయర్ బి.వై. రామయ్య, కమిషనర్ చేతుల మీదుగా సభ్యులు డిక్లరేషన్ ఫాంలను అందుకున్నారు. నూతన సభ్యులకు మేయర్, కమిషనర్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, కార్పొరేటర్ క్రిష్ణకాంత్, తదితరులు పాల్గొన్నారు. **ఎన్నికైన సభ్యులు:** 1. అహమ్మద్ షేక్ – 50వ వార్డు 2. నారాయణ రెడ్డి ఇప్పల – 28వ వార్డు 3. మునెమ్మ కురువ – 43వ వార్డు 4. వెంకటేశ్వర్లు వై. – 34వ వార్డు 5. సాంబశివ రావు చేన్నబోయిన – 39వ వార్డు

# మద్యం మత్తులో అర్చకుడి పూజలు.

**భద్రాద్రి కొత్తగూడెం :- ప్రతినిధి ఆగస్టు 01 (రిపబ్లిక్ న్యూస్)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులోని కాకతీయుల కాలం నాటి శ్రీ నీలకంటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ పూజారి రామచంద్రరావు పై ఎండోమెంట్ అధికారులకు భక్తులు ఫిర్యాదు చేశారు.ఆలయ ఈఓ శేషయ్య ఆకస్మిక తనిఖీలు చేయగా గుట్కా ప్యాకెట్లు,మద్యం సీసాలు బయట పడ్డాయి.నీలకంటేశ్వర స్వామి ఆలయంలో పూజారి గత కొంతకాలంగా మద్యం సేవిస్తూ స్వామివారికి అభిషేకాలు,పూజలు చేస్తున్నాడు. అర్చకుడిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ విధుల నుంచి తొలగించారు.

# ప్రకాష్ రెడ్డికి నిద్రలో కూడా పరిటాల రవినే గుర్తుకొస్తున్నారు

**నెలకు ఒకసారి వచ్చి కార్యకర్తలను రెచ్చగొట్టి పోతున్నావ్ -మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి పై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం**

**పాపం పేటలో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత -జగన్ రెడ్డి సూట్ కేసులు రెడీ చేసుకో.. జైలుకు వెళ్లాల్సి ఉంటుందన్న సునీత**

**అనంతపురం రాప్తాడు, ఆగస్టు 01 (రిపబ్లిక్ న్యూస్):**



మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి పరిటాల రవి అనే పేరు నిద్రలో కూడా గుర్తుకొచ్చి ఉలిక్కిపడి లేస్తున్నారని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని పాపంపేటలో ఆమె శుక్రవారం ఉదయం పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. స్థానిక రామాలయం వీధిలో ఇంటింటికి వెళుతూ లబ్ధిదారులను నేరుగా కలిసి పాత పెన్షన్లతో పాటు కొత్తగా మంజూరైన పింఛన్లు అందజేశారు. ప్రతినెల 1వ తేదీ సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకు వచ్చి పింఛన్లు అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ఒకటవ తేదీ ఇంటి తలుపుతట్టి ఇస్తున్న ప్రభుత్వం ఇది అని అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ప్రతి నెల 42 వేల మందికి సుమారు 19 కోట్ల రూపాయలతో పింఛన్లు ఇస్తున్నట్టు చెప్పారు. ఇప్పుడు కొత్తగా 631 పింఛన్లు మంజూరయ్యాయని.. వీటికి అదనంగా 25 లక్షల 20 వేలు రూపాయలు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. పింఛన్లు అందుకుంటున్న వారి కళ్లలో ఆనందం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. చంద్రబాబు తమ పెద్ద కొడుకులా ఆదుకుంటున్నారని లబ్ధిదారులు చెబుతున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి రెండు రోజుల క్రితం చేసిన వ్యాఖ్యల మీద ఆమె తీవ్రంగా స్పందించారు. ఆయన ఏ సమావేశం నిర్వహించిన పరిటాల రవి పేరు లేకుండా ఉండదన్నారు. ప్రకాష్ రెడ్డి సోదరులకు పరిటాల రవి నిద్రలో కూడా గుర్తుకొచ్చి వణుకు పుట్టిస్తున్నారన్నారు. ఆయన చనిపోయి 20ఏళ్లు అయినా వారికి ఆ భయం పోలేదన్నారు. ఐదేళ్లపాటు నియోజకవర్గంలో యథేచ్ఛగా, దోపిడీలు, దౌర్జన్యాలు చేసిన తోపు సోదరులు ఇప్పుడు కనిపించకుండా పోయారన్నారు. చిన్న కేసు నమోదైతేనే పారిపోయే ప్రకాష్ రెడ్డి... నెలకు ఒకసారి వచ్చి కార్యకర్తలను రెచ్చగొట్టి వెళ్తున్నారన్నారు. ఐదేళ్లలో మీరు చేసిన దౌర్జన్యాలు ఏంటో ప్రజలందరికీ తెలుసునన్నారు. పరిటాల రవి హత్యలు చేశారని నిత్యం ప్రచారం చేసే నువ్వు.. గత ఐదేళ్లలో అధికారం ఉండి కూడా ఎందుకు విచారణ చేసి నిజాలు నిగ్గు తేల్చలేదని నిలదీశారు. గతంలో కార్ బాంబు పెట్టి 45 మందిని పొట్టన పెట్టుకున్న దుర్మార్గులు మీరు అంటూ మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబును బాయిలో దూకమనడం కాదని... జగన్ రెడ్డి నీరు లేని బావిలో పడ్డా ఆయన చేసిన పాపాలు పోవన్నారు. నువ్వు కూడా సూట్ కేస్ సిద్ధం చేసుకోవాలని.. త్వరలోనే జైలు బాట తప్పదని పరిటాల సునీత హెచ్చరించారు.

# వైఎస్ఆర్ పార్టీకి షాక్ :కుప్పం మున్సిపాలిటీ కొత్తపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ అప్పు ముఖేష్ ఆధ్వర్యంలో పార్టీలోకి 67 కుటుంబాలు







**కుప్పం రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 1** ఈరోజు 67 కుటుంబాలు వైయస్సార్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరినారు. వారిని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ గారు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గ ప్రజలు అమితమైన ప్రేమ అభిమానాలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పైన చూపుతున్నారని. ఆయన కూడా దానికి రెట్టింపు స్థాయిలో కుప్పం ప్రజలపై అమితమైన ప్రేమ పెట్టుకున్నారని. ఆయన చేస్తున్న అభివృద్ధిని చూసి ఈరోజు కొత్తపేటలో ఇంతమంది పార్టీలోకి చేరడం శుభ సూచికమని అభివృద్ధి, ప్రశాంతత, అవినీతి లేని పాలన కోరుకునే ప్రతి ఒక్కరు చంద్రబాబు నాయుడు గారితో నడవాలని పిలుపునిచ్చారు. రాబోయే ఆరు నెలల్లో కొత్తపేట రూపు రేఖలు మారుతాయని పేర్కొన్నారు న్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం గారు, మున్సిపల్ అధ్యక్షులు రాజకుమార్ గారు సీనియర్ నాయకులు గోపీనాథ్ గారు క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్ గారు మరియు మంజునాథ్ గారు కొత్తపేట ఇంచార్జ్ అప్పు ముకేష్ గారు టిఎన్ఎస్ఎఫ్ మునియప్ప గారు మహేంద్ర గారు తిరుమగళ్ గారు వార్డు పార్టీ అధ్యక్షులు మురళి గారు లోకేష్ గారు సుకుమార్ గారు బూత్ ఇన్చార్జులు కృష్ణ గారు రాహుల్ గారు సురేష్ గారు ఉదయ్ కుమార్ గారు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ దాత, యోగ శిక్షకునికి సన్మానం

**రాయికల్ రూరల్ ప్రతినిధి,ఆగస్టు 01( రిపబ్లిక్ న్యూస్)**




జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు సుమారుగా రూ. ఐదు లక్షల ఖర్చుతో హైదరాబాద్ లో స్థిరపడిన అదే గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త తాటిపల్లి నారాయణరెడ్డి గ్రంథాలయాన్ని నిర్మించి ఇచ్చారు. కాగా శుక్రవారం నారాయణరెడ్డిని అలాగే అంతర్జాతీయ యోగా శిక్షకులు మాధవ రెడ్డిలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, మాజీ ఎంపిపి కాటిపెల్లి గంగారెడ్డి, తపస్ జిల్లా బాధ్యులు చెరుకు మహేశ్వరశర్మ, ఉపాధ్యాయ బృందంలు ఘనంగా శాలువాతో సత్కరించి మెమొంటోలు బహూకరించారు. రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ వీరిరువురికి భగవద్గీతను ప్రధానం చేశాడు. అనంతరం నారాయణరెడ్డి మాట్లాడుతూ మున్ముందు పాఠశాలకు ఎటువంటి సహాయమైన చేస్తానని, విద్యతోనే జ్ఞానం లభిస్తుందని అందరు బాగా చదివి ఉన్నత శిఖరాలలు అధిరోహించాలని అన్నారు. అంతర్జాతీయ యోగా శిక్షకులు శనివారపు మాధవరెడ్డి విద్యార్థులకు యోగా, ధ్యానం నిత్య జీవితంలో వీటి ఆవశ్యకతలపై అవగాహన కల్పించి, ఆసనాలు, యోగా, ధ్యానం నేర్పించారు. ప్రపంచానికి యోగా, ధ్యానం జ్ఞానం అందించినది మన భారత దేశమేనని, యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రధానోపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో జీయావుద్దీన్, ముజాహిద్, స్వర్ణలత, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# "ఆగస్టు 3న కుప్పం నుండి ఇచ్చాపురం వరకు రాజ్యాంగ పరిరక్షణ ప్రారంభ యాత్రని జయప్రదం చేయండి"

**కుప్పం రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 1**





కుప్పం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఈరోజు జరిగినటువంటి ప్రత్యేక సమావేశంలో, ఆగస్టు 3 నుండి ప్రారంభం అయ్యేటువంటి రాజ్యాంగ పరిరక్షణ యాత్రని జయప్రదం చేయాలని రాష్ట్ర మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు తులిబిల్లి అశోక్ బాబు, రాజ్యాంగం అనువాదుకులు దాసరి చెన్నకేశవులు గారు మాల జేఏసీ రాష్ట్ర నాయకులు ఎనముల సుదర్శనం గారు, బహుజన సేన రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప గారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు తులిబిల్లి అశోక్ బాబు మాట్లాడుతూ ఈ యొక్క రాష్ట్రంలోని ప్రజలందరకు రాజ్యాంగం పై అవగాహన కల్పిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఇచ్చినటువంటి రిజర్వేషన్ సక్రమంగా అమలు చేయాలని, రిజర్వేషన్ వర్గీకరణ క్రిమిలేయర్ విధానాన్ని వ్యతిరేకిస్తూ, ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్ శాతం అమలు చేయాలని, ఎస్సీలకు రిజర్వేషన్ శాతం పెరిగిన జనాభాకు 20% శాతం పెంచాలని ,దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్ అమలు చేయాలని, దళితుల మీద జరుగుతున్నటువంటి దాడులను వ్యతిరేకించాలని, యావత్ ఆంధ్ర రాష్ట్ర మొత్తాన్ని చైతన్యం చేయడానికి ఈ యొక్క రాజ్యాంగ పరిరక్షణ యాత్ర ప్రారంభిస్తున్నామని ,ఈ యొక్క యాత్ర కి యావత్ రాష్ట్రంలోని ముఖ్య నాయకులందరూ కూడా పాల్గొనాలని, అదేవిధంగా ఈ యొక్క యాత్రలో అన్ని జిల్లాల్లోని ప్రజలందరూ కూడా జయప్రదం చేయాలని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో భారత రాజ్యాంగాన్ని తెలుగులోకి అనువదించినటువంటి డాక్టర్ చెన్నకేశవులు గారు, రాజ్యాంగం యొక్క హక్కులు విధులు రాజ్యం యొక్క విశిష్టతను యావద రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తారని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గం స్థానిక మాల నాయకులు,బహుజన నాయకులు బహుజన సేన జిల్లా అధ్యక్షులు బర్ర సతీష్ జిల్లాఉపాధ్యక్షులు ఎన్ కుమార్ గారు, కుప్పం టౌన్ బీసీ అధ్యక్షులు రాము గారు, శాంతిపురం యూత్ అధ్యక్షులు శ్రీనాథ్ బాబు, గురుమూర్తి యూత్ ఉపాధ్యక్షులు, రామకుప్పం మండల అధ్యక్షులు రమణ గారు. మరియు పెద్ద ఎత్తున దళితుల పాల్గొని రాజ్యాంగ పరిరక్షణ యాత్రని జయప్రదం తెలియజేయాలని పిలుపునిచ్చారు

# జర్నలిస్టులకు కొత్త అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి

## - ఇళ్ళస్థలాలు కూడా వెంటనే ఇవ్వాలి- ఆగస్టు 5న జర్నలిస్టుల డిమాండ్స్ డే

## - జయప్రదం చేయాలని ఏపీయూడబ్ల్యూజే పిలుపు

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 01(రిపబ్లిక్ న్యూస్)**
కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా అర్హులైన జర్నలిస్టులకు నేటికి కొత్త అక్రిడేషన్లు ఇవ్వలేదని, మూడు నెలలకు ఒక్క సారి పొడిగిస్తూ వస్తూనే ఉందని, ఈ సారి పొడిగించకుండా కొత్త అక్రిడేషన్లు ఇవ్వాలని ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోరంట్ల కొండప్ప, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎన్వీ సుబ్బయ్య, జిల్లా సలహాదారులు వైవీ క్రిష్ణారెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈ.ఎన్.రాజు, కే శ్రీనివాస్ గౌడ్, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కే నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర సమితి సభ్యులు మధుసుధన్ గౌడ్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సుంకన్న, కోశాధికారి అంజి, జిల్లా ఉపాధ్యక్షుడు దస్తగిరి, జిల్లా సహాయ కార్యదర్శులు శివ రాజ్ కుమార్, అవినాష్, వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మధు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తుందని ఆశించామున్నారు. అయితే ఆశించిన స్థాయిలో లేదన్నారు. ముఖ్యంగా కొత్త



అక్రిడేషన్లు ఇవ్వడంలో వాయిదాల మీద వాయిదాలు వేస్తూ పోతుందన్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల ఎంతో మంది అర్హులైన జర్నలిస్టులు అక్రిడేషన్ సౌకర్యం కోల్పోయారని, ఈ ప్రభుత్వం రాకతో అందరికీ కొత్త అక్రిడేషన్లు వస్తాయని ఆశించారన్నారు. అయితే ఏడాది పూర్తి అయినా కొత్త అక్రిడేషన్లు ఇవ్వకుండా పొడిగిస్తూ వస్తోందన్నారు. దీంతో అర్హత ఉండి కూడా చాలా మంది అక్రిడేషన్లకు నోచుకోలేక పోతున్నారన్నారు. ప్రధానంగా హెల్త్ కార్డు కు దరఖాస్తు చేసుకోవాలి అంటే అక్రిడేషన్ కావాల్సి వస్తోందన్నారు. కనుక ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంకా పొడిగించకుండా కొత్త అక్రిడేషన్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే జర్నలిస్టులకు యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలని, యాంటీ అటాక్ కమిటీలు వెంటనే వేయాలని కోరారు. అలాగే జర్నలిస్టుల కు ఇళ్ల స్థలాలు అందని ద్రాక్షగా మారాయన్నారు. గతంలోని ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తామని జీవో లు విడుదల చేయడం, తీరా ఎన్నికల కోడ్ రావడం తో ఇళ్ల స్థలాల అంశం మరుగున పడుతూ వస్తోందన్నారు. ఈ సారి అలా కాకుండా కూటమి ప్రభుత్వం మానిఫెస్టో లో పేర్కొన్న విధంగా జర్నలిస్టులకు ఎన్నికల సమయంలో కాకుండా తక్షణమే ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు ఇంటి నిర్మాణానికి కూడా సహకరించాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న జర్నలిస్టుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ.. ఆగస్టు 5న జర్నలిస్టు డిమాండ్స్ డే నిర్వహించాలని రాష్ట్ర కమిటీ ఆదేశించిందన్నారు. కనుక జర్నలిస్టులు అన్ని కేంద్రాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# స్వచ్ఛ నగరాన్ని సాధిద్దాం

## - నిర్మాణ రంగ వ్యర్థాల సేకరణ ప్రారంభం - నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 01(రిపబ్లిక్ న్యూస్)**
నగర ప్రజల సహకారంతో స్వచ్ఛ నగరాన్ని సాధిస్తామని కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. శుక్రవారం ఆయన యుకాన్ ప్లాజా వద్ద తొలి నిర్మాణపు వ్యర్థాల సేకరణను ప్రారంభించారు. అదేవిధంగా రాజ్‌విహార్ సమీపంలోని హంద్రీ ఒడ్డున ఎల్లమ్మ గుడి నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు నిర్మాణం ఉన్న బండ్ రహదారిని నగరపాలక, జవనరుల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో నిర్మాణ రంగ వ్యర్థాలను ఎక్కడబడితే అక్కడ పారేయడం కారణంగా పలు ప్రాంతాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని, దీన్ని దృష్టిలో ఉంచుకుని శుక్రవారం నుండి నూతన విధానాన్ని అమలు చేస్తున్నామని



తెలిపారు. నగర పరిధిలో ఎక్కడైనా నిర్మాణ రంగ వ్యర్థాలుంటే యజమానులు ?o91-9100030250? లేదా 08518-221847 నెంబర్లకు కాల్ చేసి తెలియజేయాలని, ప్రత్యేక సిబ్బంది వచ్చి వాటిని సేకరిస్తారని పేర్కొన్నారు. ట్రాక్టర్‌కి రూ.500/- టిప్పర్‌కి రూ.1,000/- చొప్పున రవాణా చార్జీలను చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. వ్యర్థాలను జొహరపురం సి %డ% డి వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్‌కు తరలించి, పునర్వినియోగం ద్వారా ఇటుకలను తయారు చేయడం జరిగిందన్నారు. ఈ విధానానికి నగర ప్రజలు సహకరించాలని, సి %డ% డి వేస్ట్‌ను నగరపాలక వాహనాలకే అప్పగించాలని కమిషనర్ కోరారు.కార్యక్రమంలో సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, డిఈఈ క్రిష్ణలత, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, బిల్డింగ్ సూపర్వైజర్ మధుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు ప్రతిభా పురస్కారాలు








**అనంతపురం సాంస్కృతికం, ఆగస్టు 01 (రిపబ్లిక్ న్యూస్):**
తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవ సంస్థ ఐదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాల్లో సేవలు అందించిన వారిని సత్కరించారు. టీవీ రెడ్డి రచించిన అమరమ్ కవితా సంపుటి పుస్తకావిష్కరణ సీనియర్ కార్మిక నాయకుడు జి సంజీవులు ఆవిష్కరించారు. తొలిప్రతిని సీనియర్ కార్మికుడు ఎం సుబ్బ రంగయ్య అందుకున్నారు.శుక్రవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజపాలెం చంద్రశేఖర్ రెడ్డి,మానవతా రక్తదాతల కన్వీనర్ తరిమెల అమర్ నాథ్ రెడ్డి, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మంచాల రామకృష్ణారెడ్డి, ప్రజా గాయకుడు ఆదినారాయణ, జానపద సాంస్కృతిక శాఖ మాజీ చైర్మన్ పొట్లూరి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీ.వీ రెడ్డి మాట్లాడుతూ .. సమాజానికి వివిధ రకాల సేవలు అందిస్తున్న వారిని ప్రోత్సహించడం తమ సంస్థ లక్ష్యమని పేర్కొన్నారు. కవులు రచయితలు పాత్రికేయులు ఇలా అనేక రంగాలలో ఉత్తమ సేవలో అందించిన వారిని ప్రతి ఏటా సత్కరిస్తున్నామని ఆయన తెలిపారు. మానవతా రక్తదాతల కో కన్వీనర్ డాక్టర్ సలీం. రిపబ్లిక్ తెలుగు దినపత్రిక ఉమ్మడి అనంతపురం జిల్లాప్రతినిధి కోలుకొండ నాగేంద్ర ను సత్కరించారు. పాల్గొన్న కవులకు రచయితలకు పాత్రికేయులకు శాలువాలు కప్పి జ్ఞాపికలను అందజేశారు. సంస్థ నిర్వాహకులు కె అల్తాఫ్, బెల్లంకొండ రాధిక, సుబ్బరాయుడు, కే ఓ ఆర్ లక్ష్మీనారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో ఇతర ప్రాంతాల నుంచి పాల్గొన్న కవులు దుర్గా చారి, వేమల తిరుపతిరెడ్డి, డా. రవీంద్ర, సూర్య పల్లె గురునాథ్, విజయలక్ష్మి, వెంకటేశ్వరరావు, దుర్గమ్మ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం





**అనంతపురం ఆరోగ్యం, ఆగస్టు 01 (రిపబ్లిక్ న్యూస్):**
ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా అనంతపురం పట్టణంలోని సర్వజన ఆసుపత్రి చిన్నపిల్లల విభాగం సమావేశ భవనం నందు ప్రారంభోత్సవ కార్యక్రమం జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రాహర్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి , సర్వజన ఆసుపత్రి ఇంచార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, వైద్య కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మధుసూదన్ ,డి ఐ ఓ డాక్టర్ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి తల్లి కాన్పు అయిన గంటలోపు ముర్రు పాలు తన బిడ్డకు తాగించాలని దీనివల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఎటువంటి అంటూ వ్యాధులు రాకుండా తోడ్పడుతాయని,బిడ్డ అన్ని దశల్లోనూ ఆరోగ్యంగా ఉండడానికి అవకాశం ఉంటుందని,బిడ్డ మానసికంగా ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో తోడ్పడతాయని తల్లిపాలుకు మించిన శక్తి, ఆహారం ఎందులోనూ ఉండదని తెలియజేశారు, అంతేకాక పుట్టినది మొదలు ఆరు నెలలు పాటు కేవలం తల్లిపాలే తాగించాలని, ఆరు నెలల తర్వాత రెండు సంవత్సరాలు తల్లిపాలు తోపాటు అనుబంధ ఆహారం ఇవ్వాలని దీనివల్ల బిడ్డ మరియు తల్లి యొక్క ఆరోగ్యం సంపూర్ణంగా ఉంటుందని తెలియజేశారు ,ముఖ్యంగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే క్షేత్రస్థాయి సిబ్బంది ముఖ్యంగా ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎమ్స్,హెల్త్ సూపర్వైజర్స్, అంగన్వాడీ టీచర్స్ అంగన్వాడి ఆయాలు, ప్రతి గర్భిణీ స్త్రీ కి,ప్రసవించిన ప్రతి తల్లికి, వారి ఇంటి నందు కుటుంబ సభ్యులకు తల్లి పాలు ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించాలని తెలియజేశారు,
ఈరోజు నుండే ఈ నెల ఏడో తేదీ దాకా ఏడు రోజులు పాటు ఆరోగ్య శాఖ క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి గ్రామంలోనూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. కార్యక్రమం చివర్లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్స్ ను విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చిన్నపిల్లల విభాగం అధికారి డాక్టర్ రవికుమార్, డాక్టర్ శ్రీనివాసులు,గైనకాలజీ విభాగం అధికారి డాక్టర్ సుచిత్ర, డి పీ హెచ్ ఎన్ ఓ ప్రమీలా దేవి ,డెమో త్యాగరాజు,ఆరోగ్య బోధనా అధికారి గంగాధర్, వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ డి ఎస్ వి రాజు చిన్నపిల్లల విభాగం డాక్టర్స్ వారి సిబ్బంది ఆసుపత్రికి విచ్చేసిన గర్భవతులు, పాలిచ్చు తల్లులు మొదలగు వారు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా వితంతు పెన్షన్ లను పంపిణీ చేసిన వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ



**పాములపాడు ఆగస్టు-1 రిపబ్లిక్ న్యూస్:** మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో కొత్తగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా వితంతు పింఛన్ లను మన నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాంద్ర.శివానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య ల ఆదేశాల మేరకు పాములపాడు మండలంలోని,వేంపెంట గ్రామంలో గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, గ్రామ నాయకులతో, సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా వితంతు పింఛన్లు ఇప్పుడు కొత్తగా వచ్చాయనీ, వీటి వల్ల అనేక మంది వితంతువులకు, వారి జీవనానికి ఎంతో ఆసరా ఉంటాయని చెప్పడం జరిగిందన్నారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మనకోసం మన ప్రభుత్వం వచ్చాక ఏకంగా వృద్ధులకు, వితంతువులకు-4000/-, వికలాంగులకు 6000/- పెంచారన్నారు.కాబట్టి పేదల చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ఇలాంటి మంచి మంచి పథకాలు తేవడం చాలా అదృష్టంగా భావిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బి.నాగ లక్ష్మమ్మ, గ్రామ టిడిపి నాయకుడు జె.లక్ష్మీకాంతరెడ్డి, జె.రత్నమ్మ, మాజీ వైస్ ప్రెసిడెంట్ బి.సత్యరాజు, రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్ వై.దానమయ్య, వార్డు మెంబర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జన్నారం ప్రభుత్వ ఐటిఐ కళాశాల కి సొంత భవనం మంజూరు చేయాలి

## - పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి ప్రభంజనం డిమాండ్




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 01. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :**
జన్నారం లొ ప్రభుత్వ ఐటిఐ కళాశాలకి సొంత భవనాన్ని మంజూరు చేయాలని, ప్రస్తుతం నడుస్తున్న ప్రభుత్వ ఐటిఐ కాలేజీలో మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బంది, పడుతున్నారని వెంటనే సమస్యలను పరిష్కరించాలని, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి ప్రభంజనం డిమాండ్ చేశారు ఐటిఐ కళాశాలలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగాప్రభంజనం మాట్లాడుతూ.. ప్రస్తుతం నడుస్తున్న కళాశాలలో చుట్టు ప్రహరీ గోడ లేక పాములు తిరుగుతున్నాయని, అలాగే విద్యార్థులకు వాష్ రూమ్స్ లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే క్లాస్ రూములలో ఫ్యాన్లు లేక విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందని, అధికారులు వెంటనే ఐటిఐ కాలేజీలో మౌలిక వసతులు కల్పించి. అలాగే సొంత భవనాన్ని మంజూరు చేయాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పి డి ఎస్ యు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సర్పంచ్ రావి రమేష్

## జనసేన యువ నాయకుడు పిర్ల శివాజీ, చేతుల మీదగా కొత్త పెన్షన్లు అందజేత





**కాకినాడ జిల్లా ప్రతినిధి ఆగస్టు1,( రిపబ్లిక్ న్యూస్)** కాకినాడ జిల్లా యు కొత్తపల్లి మండలం, శ్రీరాంపురం గ్రామపంచాయతీ లో కూటమి ప్రభుత్వంలో అర్హులైన ఉమ్మడి జల రత్నం, తాటిపర్తి దండమ్మ, ముమ్మిడి అమ్మాజీ, నల్ల అన్నపూర్ణ, నక్క సత్యవతి, కొప్పుశెట్టి సత్యవతి, ముమ్మిడి సూర్యవతి, పాటి కృష్ణవేణి 9 మంది వితంతువు పెన్షన్లను కొత్త,కూటమి నాయకుల చేతుల మీదగా అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో. పంచాయతీ కార్యదర్శి సోమేశ్వరరావు,సచివాలయం సిబ్బంది, టిడిపి, నాయకుడు నాగళ్ళ రాజు, ఉప సర్పంచ్, వెంకటలక్ష్మి, శ్రీను, టిడిపి నాయకుడు, నాగళ్ళ శ్రీను, కూటమి నాయకులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) చొరవతో బాధిత కుటుంబానికి 3,50,000 ఎల్ ఓ సి అందజేత

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు 1 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట నియోజకవర్గం, జగ్గయ్యపేట మండలం, జయంతిపురం గ్రామానికి చెందిన గుండెపొంగు వీరబాబు లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ వరంగల్ వెళు



ండగా మార్గమధ్య లో లారీ ప్రమాదానికి గురై తీవ్ర గాయాలు పొందారు. ఈ ప్రమాదంలో ఆయన కుడి కాలు, ఎడమ చేయి విరిగిపోవడంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటంతో.ఈ విషయాన్ని గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు జయంతిపురం మాజీ ఎంపీటీసీ బండ్ల జాన్ ప్రకాష్ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తాతయ్య సచివాలయ అధికారులతో మాట్లాడి బాధిత కుటుంబానికి ?3,50,000 ఎల్ ఓ సి మంజూరు చేయించారు.శనివారం, ఆదివారం సెలవు దినాలు కావడంతో ఎమర్జెన్సీ కారణంగా ఈరోజే అమరావతి సచివాలయానికి వెళ్లి ఎల్ ఓ సి తీసుకురావాల్సి వచ్చింది. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆయన వ్యక్తిగత కార్యదర్శి అన్నెపాక రమేష్(పి ఏ), మాజీ ఎంపీటీసీ జాన్ ప్రకాష్ తో కలిసి అమరావతి వెళ్లి ఎల్ ఓ సి పత్రాన్ని తీసుకొచ్చి, విజయవాడ సన్రైజ్ ఆసుపత్రిలో ఉన్న బాధిత కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా తక్షణం సహాయం అందించినం దుకు బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణి చేసిన బైరెడ్డి.

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 1)**
గత వైసీపీ పాలనలో చేసిన ఆర్థిక దోపిడీ వల్ల రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా పేద రోగులకు ఎలాంటి అసౌకర్యం కలుగవద్దని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ ను వెంటనే విడుదల చేసి ఆదుకుంటున్నారని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ద్వారా మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను



బైరెడ్డి రాజశేఖరరెడ్డి శుక్రవారం బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ పేద రోగులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ధైర్యం ఇస్తుందన్నారు. నంద్యాల జిల్లాలోని కొలిమిగుండ్ల కు చెందిన దూదేకుల ఉసేనమ్మకు రూ.1,42,136 లక్షలు, కృష్ణగిరి మండలం చిట్యాల గ్రామానికి చెందిన లక్కసాగరం జయలక్ష్మికి రూ 20,000 వేలు, అవుకు మండలం చాగలమర్రికి చెందినజెట్టి యశ్వంత్ రెడ్డికి రూ. 52,065వేలు, నందికొట్కూరు మండలం 10.బొల్లవరం గ్రామానికి చెందిన వి. లక్ష్మీదేవమ్మ రూ.65,000 వేలు, ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన వై రామసుబ్బారెడ్డికి రూ. 64,167వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అందజేశారు.

# సజావుగా పెన్షన్ లను పంపిణీ చేయాలి

## ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 01 (రిపబ్లిక్ న్యూస్):**
ఎన్టీఆర్ భరోసా పథకం కింద సజావుగా పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. శుక్రవారం నగరంలోని నవోదయ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను ఇంచార్జి జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. లబ్ధిదారుల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏవైనా ఉంటే తెలపాలని, ప్రభుత్వం నుంచి ఏదైనా సహాయం అవసరమైతే చేస్తామని లబ్ధిదారులకు తెలిపారు.ముందుగా కే.ఉమాదేవి అనే లబ్ధిదారురాలికి 4 వేల రూపాయల వీడో పెన్షన్ ను ఇంచార్జి జిల్లా కలెక్టర్ అందించారు. అనంతరం గురుశాంతప్ప అనే లబ్ధిదారుడికి 4 వేల రూపాయల వృద్ధాప్య పెన్షన్ ను అందజేశారు. ఇంటి వద్దకే వచ్చి పెన్షన్లను అందజేయడం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం కింద అత్యంత ప్రతిష్టాత్మకంగా పెన్షన్ల పంపిణీ చేపట్టడం జరుగుతోందని, లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేయాలని అధికారులను, సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ పావని, తహసిల్దార్ హరికుమార్, స్థానిక నాయకులు బుగ్గయ్యచౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం సంక్షేమంలో సమున్నత పయనం

## మొదటి రోజే అందరికీ పెన్షన్ల పంపిణీ

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు 01 (రిపబ్లిక్ న్యూస్)**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 1,10,000 నూతన వితంతు పెన్షన్లను పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాల్లో తన నిబద్ధతను చాటుకుంటోంది. రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ, సంక్షేమ కార్యక్రమాలను విస్మరించకుండా పేద, అట్టడుగు వర్గాల జీవన ప్రమాణాలను ఉన్నతం చేయడానికి కూటమి ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేస్తోంది. ఈ క్రమంలో, నందిగామ పట్టణంలోని 16వ వార్డు దుర్గానగర్‌లో ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి లబ్ధిదారులకు పెన్షన్లను స్వయంగా పంపిణీ చేశారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ స్కీమ్ కింద ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ స్కీమ్ ద్వారా వృద్ధులు, వితంతువు లు, ఒంటరి మహిళలు, వికలాంగులు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయం అందించ బడుతోంది. ఈ పథకం కింద వితంతువులకు నెలకు రూ.4,000, వికలాంగులకు రూ.6,000, పూర్తి వైకల్యం ఉన్నవారికి దీర్ఘకాలిక వ్యాధుల తో బాధపడేవారికి రూ.10,000 వరకు పెన్షన్ అందించబడు తోంది. ఈ పెంచిన పెన్షన్ మొత్తాలు 2024 జులై నుండి అమలులోకి వచ్చాయి, ఇది రాష్ట్రంలోని 63 లక్షల మంది లబ్ధిదారులకు ఏటారూ.33,100 కోట్ల వ్యయంతో అందించబడు తోంది.తంగిరాల సౌమ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ, "రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ, ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమాన్ని విస్మరించకుండా పేద ప్రజల సంక్షేమం కోసం అవిరళ కృషి చేస్తోంది. పెన్షన్ల పంపిణీలో పారదర్శకత, సమయపాలనను నిర్ధారించడం ద్వారా ప్రభుత్వం ప్రజలకు సేవ చేస్తోంది" అని అన్నారు. నందిగామ పట్టణంలో ని 16వ వార్డు దుర్గానగర్ వార్డులో ఈ పెన్షన్ పంపిణీ కార్యక్రమం స్థానిక లబ్ధిదారు లకు ఆర్థిక భరోసాను, జీవనాన్ని అందించే దిశగా ఒక ముందడు గుగా నిలిచింది. కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమం ద్వారా సమాజంలోని బలహీన వర్గాలైన వృద్ధులు, వితంతువు లు, వికలాంగుల జీవన ప్రమాణాలను మెరుగుపరచ డంలో తన నిబద్ధతను చాటు కుంది. ప్రతి నెలా మొదటి రోజు ఉదయం 9 గంటలలోపు 80% మంది లబ్ధిదారులకు పెన్షన్లు చేరేలా చేయడం, 98% పంపిణీ ని మొదటి రోజే పూర్తి చేయడం వంటి విధానాలు ప్రభుత్వ పారదర్శకతను, సమర్థతను తెలియజేస్తున్నాయి.ఆర్థిక సంక్షోభంలోనూ సంక్షేమాన్ని కొనసాగిస్తూ, ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో సమున్నత భవిష్యత్తు నిర్మాణా నికి కృషి చేస్తోంది. ఈ కార్యక్ర మం ద్వారా, నందిగామ నియోజకవర్గంలోని ప్రజలు కూడా ప్రభుత్వ సంక్షేమ ఫలాల ను అందుకుంటూ, ఆర్థిక స్వావ లంబన దిశగా అడుగులు వేస్తున్నారని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మ ణ్యం బోస్, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, ఆర్డీవో బాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ లోవా రాజ్, సచివాలయ అధికారులు, కూటమి నేతలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పారామౌంట్ ఇండస్ట్రీస్‌ను తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రాఘురామ్ ఈ రోజు సందర్శించారు.

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు 1 (రిపబ్లిక్ న్యూస్)**




కొనకంచి క్రాస్ రోడ్, పెనుగంచి ప్రోలు మండలం, జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలు మండల పరిధిలోని కొనకంచి క్రాస్ రోడ్‌లో గల పారామౌంట్ ఇండస్ట్రీస్‌ను తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రాఘురామ్ ఈ రోజు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల పారామౌంట్ కంపెనీలో చోటు చేసుకున్న కొన్ని దురదృష్టకర సంఘటనలపై ఆందోళన వ్యక్తం చేశారు. కొంతమంది ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందని, ఇటువంటి అనుచిత ప్రవర్తనను ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదని తెలిపారు. కొంతమంది ప్రభుత్వ ఉద్యోగుల నిర్లక్ష్యచర్యల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంలో అవినీతి అధికారులకు స్థానం లేదని తేల్చి చెప్పారు. ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉందని చెప్పారు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో పారిశ్రామిక రంగం పూర్తిగా నాశనం అయ్యిందని, పెట్టుబడిదారులు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు వెనకడుగు వేసినట్లు చెప్పారు. ఇప్పుడు చంద్రబాబు నాయక త్వంలో ఏర్పాటు అయిన కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో, మళ్లీ పారిశ్రామిక రంగం ఉత్తేజాన్ని పొందుతోంద ని, ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు స్వర్గధామంగా మారుతుందని నెట్టెం రఘురాం వివరించారు.ఈ సందర్భంగా ఆయన పారామౌంట్ సంస్థ అధినేత వెనిగళ్ల సురేష్ బాబు సేవలను ప్రశంసించారు. మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చి, ఎంతో కష్టపడి పరిశ్రమను స్థాపించి, స్థానికంగా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించారని అన్నారు. ప్రస్తుతం ఈ కంపెనీ ద్వారా 400కు పైగా స్థానిక కుటుంబాలు ఇతర జిల్లాల నుండి వచ్చిన 300 కుటుంబాలు మొత్తంగా 700కు పైగా కుటుంబాలు జీవనాధారా న్ని పొందుతున్నాయి. కంపెనీ విస్తరణ పనులను పరిశీలించిన అనంతరం, రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తి మద్దతును ప్రకటించారు. త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చేసి మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సూచించారు. అలాగే కంపెనీ సిబ్బంది, ఉద్యోగులు తమ తమ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. వెనిగళ్ల సురేష్ బాబు వ్యక్తిగతంగా అందుబాటులో లేకపోయినా, ఫోన్ ద్వారా నెట్టెం రఘురాంతో మాట్లాడారు. ప్రభుత్వం తీసు కుంటున్న చర్యలపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. పారిశ్రామిక వేత్తలపై ప్రభుత్వం చూపిస్తున్న శ్రద్ధ, మద్దతు ప్రశం సనీయమని అభిప్రాయపడ్డారు.

## బంగారు కుటుంబాలకు మార్గదర్శకులు మీరే

### అవకాశాలను అందిపుచ్చుకుని పారిశ్రామికవేత్తలు కండి

### స్వర్ణాంధ్ర -విజన్ 2047 లక్ష్యంలో భాగస్వాములు కండి-జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు 1 (రిపబ్లిక్ న్యూస్)**




పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ఉపాధి అవకాశాలను మెరుగు పరిచి మహిళా పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో సెర్ప్ ద్వారా శిక్షణా కార్యక్రమాల ను సద్వినియోగం చేసుకోవాల ని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు. విజయవాడ రూరల్ గొల్లపూడి లోని హెూటల్‌లో సెర్ప్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి వ్యవసాయ ఆధారిత జీవనోపాదుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ హాజరయ్యా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్) ద్వారా చేపడుతు న్న కార్యక్రమాలు మహిళల జీవన ప్రమాణాలను పెంచడం తో పాటు మహిళా సాధికారకత కు తోడ్పడుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పి4 కార్యక్రమంలో భాగస్వాము ల్కె మహిళా పారిశ్రామిక వేత్తలు బంగారు కుంటుంబాలకు మార్గ దర్శకులు కావాలన్నారు. తద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించి న స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యా లను చేరుకునేందుకు కృషి చేయాలని కోరారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా ఇప్పటికే ఎగ్జిబిషన్లు, వర్క్ షాపులు, ప్రత్యేక ఇగ్నేట్ సెల్ ద్వారా అవగాహన కల్పిస్తూ ప్రతి మహిళను పేదరికం నుండి దూరం చేసి ఔత్సాహిక పారిశ్రా మిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాలపై అవగాహన కల్పించుకోవాల న్నారు. జాతీయ ఉపాధి హామీ, వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక శాఖల ద్వారా అమలు జరుగుతున్న పథకాల తో పాటు ఏపి ఫడ్ ప్రాసెసింగ్ సొసైటీ (ఎపిఎఫ్‌పిఎస్), ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ (పిఎంఎఫ్ఎంఇ) పథకాలపై పూర్తి అవగాహన కలిగి సద్విని యోగం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. సెర్ప్ సీఈవోవాకాటి కరుణ వర్చువల్ గా హాజరై దశదిశ నిర్దేశించారు. శిక్షణా కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల డిపిఎం లైవ్లీహుడ్స్, ఏపిఎం లైవ్లీహుడ్స్ హాజరయ్యారు. ముగింపు కార్యక్రమంలో డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్.వి.నాంచార రావు సెర్ప్ అసి స్టెంట్ డైరెక్టర్ మహిత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### పెద్దవరంలో సుపరిపాలనలో తొలి అడుగు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు 1 (రిపబ్లిక్ న్యూస్)**



ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా చేపట్టి, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. ఈ సందర్భంగా నందిగామ మండలం పెద్దవరం గ్రామంలో జరిగిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పాల్గొని, ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణం గా పారదర్శక, సమర్థవంతమైన పాలన అందించడానికి కట్టుబడి ఉందని సౌమ్య పేర్కొన్నారు. "మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది. రాష్ట్రంలోని ప్రతి గ్రామం, ప్రతి కుటుంబం అభివృద్ధి పథంలోభాగస్వామ్యం కావాలన్నదే మా సంకల్పం," అని ఆమె అన్నారు. పెద్దవరం గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో, స్థానిక సమస్యలపై గ్రామస్థులతో సౌమ్య చర్చించారు. రోడ్లు, తాగునీరు, విద్య, వైద్యం వంటి ప్రాథమిక సౌకర్యాలను మెరుగు పరచడంతో పాటు, గ్రామీణ ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "సూపర్ సిక్స్" సంక్షేమ పథకాల ద్వారా పేదలు, రైతులు, మహిళలు, యువత సాధికారత సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తంగిరాల సౌమ్య ప్రసంగం గ్రామస్థుల్లోఉత్సాహాన్ని నింపింది. "మా ఎమ్మెల్యే మా సమస్యలను అర్థం చేసుకుని, వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారు," అని ఓ గ్రామస్థుడు సంతృప్తి వ్యక్తం చేశారు. 2014లో నందిగామ ఉప ఎన్నికలో తొలిసారి గెలిచి, 2024 ఎన్నికల్లో మరోసారి విజయం సాధించిన తంగిరాల సౌమ్య, ఇటీవలే ఆంధ్రప్రదేశ్ శాసనసభలో విప్‌గా నియమి తులయ్యారు. నందిగామ నియోజకవర్గ అభివృద్ధికి ఆమె చేస్తున్న కృషిని స్థానికులు కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమం ద్వారా, కూటమి ప్రభుత్వం ప్రజలతో మమేకమై, సుపరిపాలన దిశగా చేస్తున్న ప్రయత్నాలు మరోసారి స్పష్టమయ్యాయి. ఈ కార్యక్ర మంలో నియోజకవర్గ పరిశీలకు లు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్ కూటమినేతలు, తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు 1 (రిపబ్లిక్ న్యూస్)**

జగ్గయ్యపేట పురపాలక సంఘ పరిధిలోని క్రొత్తగా మంజూరు కాబడిన 66 సామాజిక భద్రతా పెన్షన్లను శాసనసభ్యులు, శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) చేతుల మీదుగా పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో లబ్ది దారులకు అందచేయుట జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 66 నూతన పెన్షన్ల నిమిత్తం రూ.2,64,000/-లు మంజూరు కాబడినవి, పట్టణం నందు ఇప్పటికి మొత్తం 4,841 పెన్షన్లు మంజూరు అయ్యి ప్రతి నెల మొదటి తారీఖున రూ. 2 కోట్ల 12 లక్షల వరకు అందచేయుట జరుగుచున్నది. ఇది మంచి ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందిచే పథకం తప్పకుండా అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్ర, కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ డి.టి.వి. కృష్ణరావు, కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేతవీరునిపాడు గుత్తవారిపాలెం ఎత్తిపోతల పథకాన్ని స్విచ్ ఆన్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు 1 (రిపబ్లిక్ న్యూస్)**



నందిగామ నియోజకవర్గంలోని కేత వీరునిపాడు గుత్త వారిపాలెం ఎత్తిపోతల పథకాన్ని శుక్రవారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోటా వీరబాబు, డీసీ చైర్మన్లు, స్కీం ప్రెసిడెంట్లు స్థానిక అధికారులు పాల్గొన్నారు.ఈ ఎత్తిపోతల పథకాన్ని తంగిరాల సౌమ్య స్విచ్ ఆన్ చేసి నీటిపారుదల సౌకర్యాన్ని అధికారికంగా అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ పథకం ద్వారా స్థానిక రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడి, వ్యవసాయ ఉత్పాదకత పెరిగే అవకాశం ఉందని ఆమె తెలిపారు. కేత వీరుని పాడు కింద 3543 ఎకరాలు గుత్తవారి పాలెం క్రింద 1682 ఎకరాల ఆయకట్టు సాగు జరుగు తుందని "మా ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని ఆమె తెలియజేశారు. ఈ ఎత్తిపోతల పథకం ప్రాంతం లోని వ్యవసాయ అభివృద్ధికి కీలకమైన అడుగు" అని తంగిరాల సౌమ్య అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు స్కీం ప్రెసిడెంట్లు పథకం యొక్క సాంకేతిక వివరాలను వివరించారు.ఈ ఎత్తిపోతల పథకం నందిగామ నియోజకవర్గంలో వ్యవసాయ అభివృద్ధికి మరో మైలురాయిగా నిలుస్తుందని, రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడతా యని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోటా వీరబాబు, డీసీ చైర్మన్లు, స్కీం ప్రెసిడెంట్లు, రైతాంగం, రైతు నేతలు, స్థానికులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు 1 (రిపబ్లిక్ న్యూస్)**



కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని జిల్లా అధికార ప్రతినిధి నెలకుదిటి శివనాగేశ్వరరావు, మండల కన్వీనర్ మంచాల చంద్రశేఖర్ లు అన్నారు. నందిగామ మండలం పల్లగిరి, అంబారుపేట గ్రామాలలో గురువారం బాబు షూరిటీ - మోసం గ్యారంటీ, చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తు చేస్తూ కార్యక్రమం నిర్వహించి క్యూఆర్ కోడ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. వైయస్ జగన్మోహన్ రెడ్డి కంటే ఎక్కువ సంక్షేమ పథకాలు ఇస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు అండ్ కో అధికారంలోకి వచ్చి ఏడాది దాటిన వాటిని అమలు చేయడంలో ఘోరంగా విఫల మైందన్నారు. అమలు సాధ్యం కానీ హామీలు గుప్పించిన చంద్రబాబుకు ప్రజలు రానున్న ఎన్నికల్లో సరైన గుణపాఠం చెబుతారని వారు పేర్కొన్నారు. పల్లగిరి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ కన్వీనర్ గా చాగంటి శ్రీనివాసరెడ్డి , అంబారుపేట గ్రామ పార్టీ కన్వీనర్ గా గోరెంట్ల శ్రీనివాసరావు, రాఘవాపురం గ్రామ కన్వీనర్ గా నూణావత్ స్వామి నాయక్ లను ఆ గ్రామల పార్టీ నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు పెసరమెల్లి సురేష్, స్టాలిన్, ఐలపోగు రాంబాబు, చాగంటి రవికిరణ్ రెడ్డి, చిలుకూరి బుచ్చిరెడ్డి, నెలకుదిటి మహేష్, గాడిపర్తి రామకృష్ణ పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల ముఖ గుర్తింపు హాజరు విధానం

### స్వీయ హాజరు నమోదు బాగుంది -ఉపాధ్యాయులు




**యాలాల,ఆగస్టు 1, (రిపబ్లిక్ న్యూస్):**రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వీయ హాజరు నమోదు కార్యక్రమం బాగుందని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ముఖం గుర్తింపు ద్వారా ఉపాధ్యాయుల హాజరు విధానం అధికారికంగా ప్రారంభమైంది. శుక్రవారం యాలాల మండలం కోకట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయుల హాజరు నమోదు ను యాలాల మండల పీ. ఆర్.టీ. యు. అధ్యక్షులు కృష్ణారెడ్డి నమోదు చేశాడు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ వ్యవస్థతో ఉపాధ్యాయులు తాము పాఠశాల ప్రాంగణంలో ఉన్నప్పుడే మొబైల్ ద్వారా ముఖ గుర్తింపు ద్వారా స్వీయ హాజరును నమోదు చేయవలసి ఉంటుంది.ఈ విధానం ద్వారా ఉపాధ్యాయుల హాజరును పారదర్శకంగా మరియు సమయానికి నమోదు చేయగలుగుతారు. పాఠశాల పరిధిలో లేకపోతే హాజరు నమోదు కాకుండా లోకేషన్ మ్యాచ్ కాలేదని మేసేజ్ వంటి సందేశం వస్తుంది. అలాగే, డ్యూటీపై ఇతర శాఖల కార్యక్రమాల్లో పాల్గొంటున్న ఉపాధ్యాయులు వివరాలను ఎఫ్. ఆర్. ఎస్. లో నమోదు చేయవలసి ఉంటుంది.ఈ ఆధునిక సాంకేతికతతో కూడిన పద్ధతి ఉపాధ్యాయుల విధులకు హాజరు విషయంలో ఖచ్చితత్వాన్ని తీసుకువస్తుందని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ స్వీయ హాజరు నమోదు అన్ని శాఖలో ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు

# కీచక ఉపాధ్యాయునిపై ఫోక్సో కేసు నమోదు

## - బదిలీపై వెళ్లిన తప్పనిశిక్ష




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 01. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :** విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కోటపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అట్టెం అశోక్ పై పోలీసులు ఎట్టకేలకు పోక్సో కేసు నమోదు చేశారు. మంచిర్యాల జిల్లా కోటపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల హెచ్ఎం అట్టెం అశోక్ తమపై అసభ్యంగా ప్రవర్తిస్తూ, వేధింపులకు గురిచేస్తున్నాడని గతంలో విద్యార్థినిలు రోడ్డుపై బైఠాయించి ఆందోళన జరిపిన విషయం విదితమే, అనంతరం అతనిని పై అధికారులు బదిలీ చేసి చేతులు దులుపుకున్నారు. ఈ విషయంపై సిఐ బన్సీలాల్, ఎస్ఐ రాజేందర్ మాట్లాడుతూ.. విద్యార్థుల తరపున జిల్లా బాలబాలికల సంరక్షణ అధికారి ఆనంద్ నిందితుడైన ప్రధానోపాధ్యాయుడు అశోక్ విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ, వారిని వేధిస్తున్నాడని మాకు ఫిర్యాదు చేయడంతో నిందితునిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు అయన పేర్కొన్నారు.

# రాయికల్ ఏపిఎంగా బాధ్యతలు స్వీకరించిన పోతు నరహరి



**రాయికల్. ఆగస్టు 01.( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో కొత్తగా నియమితులైన ఐకెపి ఎపిఎం పోతు నరహరి శుక్రవారం రోజున తన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయన కథలాపూర్ మండలం నుండి బదిలీపై రాయికల్ కు వచ్చారు. ఇప్పటివరకు రాయికల్ మండలం ఏపీఎంగా విజయవంతంగా సేవలందించిన రాజేష్ బదిలీపై నిర్మల్ జిల్లాకు వెళ్లారు. ఈ సందర్భంగా పోతూ నరహరి మాట్లాడుతూ రాయికల్ మండలంలోని స్వయం సహాయక సంఘాల అభివృద్ధి మహిళ సాధికారత లక్ష్యంగా పనిచేస్తానని. అన్నారు.

# అంధులకు మ్యూజిక్ సిస్టం అందించిన సామినేని విమల భాను.

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు 1 (రిపబ్లిక్ న్యూస్)**





ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను సతీమణి విమల భాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమల భాను విజయవాడలోని గుణదల రోడ్డు నందు ఉన్న విజయ మేరీ అంధుల స్కూల్ ను సందర్శిం చారు. రేపు అనగా ఆగస్టు 2వ తేదీన ఉదయభాను జన్మదినం పురస్కరించుకొని పిల్లల సమక్షంలో కేకును కట్ చేసి పండ్లు, స్వీట్స్ ను పంపిణీ చేశారు. పిల్లల కోరిక మేరకు విమల భాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో మ్యూజిక్ సిస్టం ఫౌండేషన్ చైర్మన్ విమల భాను పిల్లలకు అందజేశారు.
ఈ కార్యక్రమంలో బెస్ట్ హాస్పిటల్ సి ఈ ఓ డాక్టర్ శ్రీ తేజ, నందిగామ జనసేన పార్టీ ఇంచార్జ్ తంబపల్లి రమాదేవి, జ్యోతిక తదితరులు పాల్గొన్నారు.

# రామకుప్పం,కాంగ్రెస్ నాయకులని పై టీడీపీ నాయకులు దాడి










**రామకుప్పం రిపబ్లిక్ న్యూస్ ఆగస్ట్ 1**అందరికీ నమస్తే ఈరోజు కుప్పం నియోజకవర్గంలో రామకుప్పం మండలంలో మణింద్రం గ్రామం ఎంపీ టి సి నామినేషన్ జరుగుతుండగా కాంగ్రెస్ పార్టీ నుంచి నామినేషన్ వేయడానికి వెళ్లిన చిత్తూరు జిల్లా అధ్యక్షులు కోటూరు భాస్కర్ పైన అలాగే మన పలమనేర్ కోఆర్డినేటర్ బివిఎం శివ శంకర్ పైన కుప్పం నియోజకవర్గం కోఆర్డినేటర్ ఆవుల గోపి పైన కూటమి ప్రభుత్వం ఈ దాడికి పాల్పడిన వారిపై వెంటనే పోలీసులు స్పందించాలి మరియు ప్రభుత్వం స్పందించాలి రాష్ట్ర ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు కూడా స్పందించాలని తెలియజేస్తున్నాము

# ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు దాతల సహకారం ఎంతో అవసరం.

## మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి.





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 1)**
విద్య వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో నూటికి 95 శాతం నిరుపేద విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నారని, ఆలాంటి నిరుపేద విద్యార్థులకు దాతల సహకారం ఎంతో అవసరమని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు.
శుక్రవారం నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని బైరెడ్డి రాజశేఖరరెడ్డి నగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వి.చెంచు రెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన భోజనశాలను మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ప్రారంభించారు.
ఈ సందర్భంగా బడి పిల్లలకు బైరెడ్డి స్వయనా భోజనం వడ్డించి మాట్లాడతూ దాతల సహకారంతో తల్లితండ్రుల జ్ఞాపకార్థం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కోసం భోజనశాల ఏర్పాటు చేయడం సంతోష కరమన్నారు. మన రాష్ట్రంలో పేద విద్యార్థుల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ల ప్రత్యేక శ్రద్ధ వల్ల డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తున్నారని, విద్యార్థుల కోసం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో దాతల సహకారంతో ఇలాంటి భోజనశాల ఏర్పాటు చేస్తే పరిశుభ్రమైన వాతావరణంలో విద్యార్థులు భోజనం చేసి ఆరోగ్యవంతంగా ఉంటూ మంచి చదువులు చదువుకునేందుకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు ప్రభాకర్ రెడ్డి, నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ డి. సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్ చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# వేమనపల్లి లో బీజేపీ మండల స్థాయి ఎంపీటీసీ ఎన్నికల కార్యశాల





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 01. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :** వేమనపల్లి మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో జరుగనున్న నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, భారతీయ జనతా పార్టీ వేమనపల్లి మండల అధ్యక్షులు ఏట మధుకర్ అధ్యక్షతన నిర్వహించిన, బీజేపీ మండల స్థాయి ఎంపీటీసీ ఎన్నికల కార్యశాల నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల సంరచన ప్రభారీ, జిల్లా ఉపాధ్యక్షులు రాపర్తి వెంకటేశ్వర్లు, బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు కోడి రమేష్ పాల్గొన్నారు, బీజేపీ శ్రేణులతో కలిసి రమేష్ ని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో బీజేపీ బలంగా ఉందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి వార్డు స్థాయి, గ్రామ స్థాయి, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థాయిలో అనుసరించాల్సిన విధి విధానాలపై నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఎన్నికలు ఎప్పుడూ వచ్చిన సిద్ధంగా ఉండాలని, మండలంలోని ప్రతి గ్రామపంచాయితీలో ఉన్న సమస్యలపై పోరాడాలని, ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లోనూ బీజేపీ బలమైన శక్తిగా అవతరించిందని, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే జరుగుతుందన్న విషయాన్ని మరింత బలంగా మనం ప్రజల్లోకి తీసుకొని పోవాలని, ఇక ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు, ఆరు గ్యారంటీల వైఫల్యాలను ప్రజల్లో ప్రచారం చేయాలని మాట్లాడారు. మీ గ్రామాల్లో నెలకొన్నటువంటి సమస్యల పరిష్కారానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు ఎనుముల వెంకటేష్, కొప్పుల చరణ్ రాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మడే శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షులు ముల్కల సత్యనారాయణ, నౌనూరి రమేష్ గౌడ్, నగోష పోచన్న, బిజేవైఎం అధ్యక్షులు కంపెల అజయ్ కుమార్, జుమ్మిడే వెంకటేష్, బీజేపీ నాయకులు కొప్పుల మధునయ్య, సీపెల్లి కిషోర్, కోయిల స్వామి, కుబిడే అంజన్న, గొండే రాజన్న, కొత్తూరి పోచయ్య, మడే సమ్మయ్య, ఎల్కరి శేఖర్, ఎల్కరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ మాసం సేల్ అంటూ సైబర్ నేరాలు

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి -జిల్లా ఎస్పీవిక్రాంత్ పాటిల్ ఐపియస్



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 1)**
శ్రావణ మాసం సేల్ పేరుతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శుక్రవారం తెలిపారు. ఆకర్షణీయమైన ఆఫర్లు, డిస్కౌంట్ల పేరుతో వచ్చే సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఉండాలంటే, తెలియని లింక్‌లను క్లిక్ చేయకూడదని, అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లను పట్టించుకోకూడదని సూచించారు.
శ్రావణ మాసం సేల్ అంటూ సైబర్ నేరగాళ్లు ఆకర్షణీయమైన ఆఫర్లతో మోసాలకు పాల్పడే అవకాశం ఉంది. ఈ సందర్భంగా, ప్రజలు కొన్ని జాగ్రత్తలు పాటించడం ద్వారా సైబర్ నేరాల బారిన పడకుండా ఉండవచ్చు.

**అపరిచిత లింక్‌లను క్లిక్ చేయవద్దు:**
శ్రావణ మాసంలో వచ్చే ప్రత్యేక ఆఫర్లు, డిస్కౌంట్ల పేరుతో వచ్చే అపరిచిత లింక్‌లను క్లిక్ చేయకూడదు. ఇలాంటి లింక్‌ల ద్వారా మీ వ్యక్తిగత సమాచారం తస్కరించే అవకాశం ఉంది.
అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లను పట్టించుకోకూడదు:
తెలియని వ్యక్తుల నుండి వచ్చే కాల్స్ లేదా మెసేజ్‌లలో బ్యాంక్ వివరాలు, ఓటీపీలు వంటి వ్యక్తిగత సమాచారం కోరితే, వాటిని పట్టించుకోకూడదు.
అధికారిక వెబ్‌సైట్‌లను మాత్రమే సంప్రదించాలి:
ఏదైనా ఆఫర్ గురించి తెలుసుకోవాలంటే, అధికారిక వెబ్‌సైట్‌లను మాత్రమే సంప్రదించాలి.
ఖచ్చితంగా ధృవీకరించుకోవాలి:
ఏదైనా కొనుగోలు చేసే ముందు, ఆఫర్ నిజమైనదేనా అని ఖచ్చితంగా ధృవీకరించుకోవాలి.
పాస్‌వర్డ్‌లను సురక్షితంగా ఉంచుకోవాలి:
మీ పాస్‌వర్డ్‌లను ఎప్పటికప్పుడు మార్చుకుంటూ, సురక్షితంగా ఉంచుకోవాలి. తెలియని ఫోన్ కాల్స్, ఓటిపీల పట్ల అప్రమత్తంగా ఉండాలి.
సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలి:
ఒకవేళ మీరు సైబర్ మోసానికి గురైతే, వెంటనే సైబర్ క్రైమ్ 1930 హెల్ప్ లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలి. **అదేవిధంగాwww.cybercrime.gov.inలో** ఫిర్యాదు చేయాలి.
ఇలాంటి మోసాల గురించి కుటుంబసభ్యులు, స్నేహితులకు తెలియజేసి సైబర్ మోసాల బారిన పడకుండా అవగాహన పెంచాలి.
సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతుంటారు, కాబట్టి ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మాదిగ హక్కుల దండోరా



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 01. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :** మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు మాదిగ ఆధ్వర్యంలో మాదిగ హక్కుల దండోరా నాయకులు, బెల్లంపల్లి మున్సిపాలిటీ కి బదిలీ పై వచ్చిన నూతన మున్సిపల్ కమిషనర్ రమేష్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువ తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు మాదిగ మాట్లాడుతూ.. బెల్లంపల్లి పట్టణంలో, పలు బస్తీల్లో, వార్డులో, చాల పారిశుద్ధ్య, పనులు చాల నత్త నడకన సాగుతున్నాయని, పట్టణంలోని పలు కూడలి రోడ్ల లో, వీది దిపాలు సరిగా పని చేయడం లేదనీ, పందులు, కుక్కలు, ఆవులు రోడ్ల పైన ఉండడం మూలంగా వాహన దారులు ప్రమాదాలకు, గురవుతున్నారని, వీటిని రోడ్లు పై ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని, వాటిని వెంటనే బహిరంగ ప్రదేశాలలో ఉంచాలని కోరారు. అదే విధంగా ఈ వర్షాకాలం కారణంగా వార్డు లలో చెత్త పేరుకు పోవడంతో చాల దోమలు, ఈగలు, తయారు అయ్యి, మలేరియా, డెంగ్యూ, డయేరియా, లాంటి భయంకర వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున మున్సిపల్ కమిషనర్ సిబ్బంది. అన్ని ఏరియాలోని కలువర్టు లు క్లీన్ చేయించి బ్లిచింగా పౌడర్ చల్లి ప్రజా ఆరోగ్యం పైన ప్రత్యేక శ్రద్ధ చూపలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగారపు రమేష్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, గోగర్ల శేఖర్ జిల్లా అధికార ప్రతినిధి, ఇడిగిరాల ప్రసాద్ జిల్లా కార్యదర్శి, కళ్ళేపల్లి నవీన్ నియోజక వర్గ అధ్యక్షుడు, ఎనగందుల శివాజీ పట్టణ అధ్యక్షుడు, కలువల అనిల్ ఎం ఎస్ యు జిల్లా అధ్యక్షుడు, గొడిశాల ఐలక్క
బెల్లంపల్లి మండల మహిళా అధ్యక్షురాలు, సంగే సారయ్య పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్, బోగి రాజు పట్టణ ఉపాధ్యక్షుడు, నాతరి భీమయ్య మాదిగ హక్కుల దండోరా సీనియర్ నాయకులు, ఎల్తురి సురేష్, పట్టణ నాయకులు, రాసకొండ శంకర్ సీనియర్ నాయకులు, గోగర్ల రమేష్ సీనియర్ నాయకులు, కల్లెపల్లీ వేణు, పట్టణ సీనియర్ నాయకులు తదితరాలు పాల్గొన్నారు.

# కిడ్నాప్ అయిన బాలుడి కేసును 24 గంటల్లోపు చేదించిన కర్నూల్ పోలీసులు.



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 1)**
కర్నూలు జిల్లా, ఉలిందకొండ పోలీసు స్టేషన్ పరిధిలో కల్లూరు మండలం, లక్ష్మీపురం గ్రామం శివారులో స్కంద వెంచర్ లో నివాసం ఉంటున్న తెలుగు సురేష్, తెలుగు విజయలక్ష్మి ల కొడుకు తెలుగు మోక్షిత్, వయస్సు 10 సం.లు లక్ష్మీపురం గ్రామంలో రామక్రిష్ణ విద్య మందిర్ లో 5వ తరగతి చదువుతూ నిన్నటి రోజు అనగా 31.07.2025 వ తేదినాడు మధ్యాహ్నం 12:00 గంటలకు స్కూల్ నుండి ఇంటికి వచ్చి భోజనం చేసి తిరిగి స్కూల్ వెళ్ళి సాయంత్రం స్కూల్ నుండి ఇంటికి రాలేదు అని, అతని తల్లిదండ్రులు స్కూల్ కు వెళ్ళి విచారించుకొనగా సదరు బాలుడు మధ్యాహ్నం అసలు స్కూల్ కు రాలేదు అని తెలుసుకొని, సదరు బాలుడు కనిపించకుండా పోవడంతో. విజయలక్ష్మి తన స్వంత చెల్లెళ్ళు తెలుగు రాణి భర్త బ్రహ్మయ్య, తెలుగు జ్యోతి భర్త శివ క్రిష్ణ, మరియు తెలుగు రేణుక ల పైన అనుమానం ఉన్నది అని 31.07.2025వ తేది రాత్రి 9.30 గంటలకు ఉలిందకొండ పోలీసు స్టేషన్ లో తెలుగు సురేష్ ఫిర్యాదు ఇవ్వడము జరిగినది. సదరు ఫిర్యాదు పైన ఉలిందకొండ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగినది.
కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశములతో, కర్నూలు టౌన్ డి.ఎస్.పి జె. బాబు ప్రసాద్ ఆద్వర్యంలో, కర్నూలు రూరల్ సర్కిల్ %జ×% ఎం .చంద్ర బాబు నాయుడు , ఉలిందకొండ యస్.ఐ. ఏ. ధనుంజయ మరియు కె.నాగలపురం ఎస్సైసి. శరత్ కుమార్ రెడ్డి రెండు టీం లు గా ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టినారు. విచారణలో బాగంగా సదరు బాలుడి ఇంటిలోనే నివాసం ఉంటున్న వెలుర్తి మండలం, మల్లేపల్లె గ్రామం నివాసి అయిన మనోహర నాయుడు, వయస్సు 29 సం.లు, పైన అనుమానంతో అతని పైన నిఘా పెట్టడం జరిగినది. ఈ రోజు అనగా 01.08.2025 వ తేదినాడు సదరు మనోహర నాయుడు వెల్దుర్తి వైపు వెళ్ళినాడన్న సమాచారం పైన అతనికోసం వెతుకుతూ ఉండగా, 01.08.2025 వ తేదినాడు సాయంత్రం 4.30 గంటలకు సదరు మనోహర నాయుడు, కనిపించకుండా పోయిన బాలుడు మోక్షిత్ తో పాటు వెల్దుర్తి రైల్వే స్టేషన్ ఎదురుగా, కృష్ణగిరి టర్నింగ్ నుండి కర్నూలు వచ్చే దారిలో కారులో ఉండగా కనిపెట్టి అతన్ని పట్టుకోవడం జరిగినది. విచారణలో సదరు మనోహర నాయుడు అక్రమ సంబందం కారణంగా బాలుడి తల్లికి తన చెల్లెళ్లతో ఉన్న కుటుంబ సమస్యల కారణంతో, మరియు వారిని భయపెట్టి వారి నుండి డబ్బులు, ఆస్థి ని రాబట్టుకోవాలని ఉద్దేశ్యంతో పథకం పన్ని, మనోహర నాయుడు బాలుడు మోక్షిత్ కు, వారి బందువులు అతన్ని చంపుటకు ప్రయత్నం చేస్తున్నారు అని మాయమాటలు చెప్పి అతన్ని తీసుకొని వెళ్ళి క్రిష్ణగిరి మండలం, కంబాలపాడు గ్రామంలో తనకు తెలిసిన వ్యక్తుల ఇంటిలో దాచి పెట్టి తిరిగి వచ్చి, తమకు ఏమి తెలియనట్లు మనోహర నాయుడు కుటుంబ సభ్యులతో పాటు బాలుడి కొరకు వెతుకుతూ ఉన్నట్లు నటించినారు అని తేలింది. ఈ విషయం తెలియని బాలుడి తండ్రికి విజయలక్ష్మి తన చెల్లెళ్ళ పైన అనుమానం వచ్చే లాగున చెప్పి వారిపైన కేసు నమోదు చేయించి, బాలుడికి మాయమాటలు చెప్పి కిడ్నాప్ చేసినందుకు గాను సదరు మనోహర నాయుడి ని అదుపులోకి తీసుకోవడం జరిగినది, కేసు ను కిడ్నాప్ కింద సెక్షన్లు మార్చి అతన్ని కోర్టు వారి ఎదుట హాజరు పరుచనున్నారు.
ఈ నేరంలో కుటుంబ సభ్యుల పాత్ర పైన పూర్తిగా విచారణ చేసి తదుపరి చర్య తీసుకొనబడును.
ఈ సందర్భంగా కనిపించకుండా పోయిన బాలుడిని 24 గంటల లోపుగా విదారణ చేసి కనిపెట్టిన పోలీసు అధికారులు సీఐ ఎం.చంద్రబాబు నాయుడు ని, ఎస్సై లు ఏ. ధనుంజయ, సి. శరత్ కుమార్ రెడ్డి, సిబ్బందిని డి.ఎస్.పి అభినందించినారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



# ప్రభుత్వం ఉమ్మడి సీనియార్టీ ఆధారంగా ఎంఈఓ-1 పోస్టులను భర్తీ చేయాలి

### పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్.చాంద్ బాష

**పాములపాడు ఆగస్టు-1 రిపబ్లిక్ న్యూస్:-**
ఉమ్మడి సీనియార్టీ ఆధారంగా ఎంఈఓ-1 పోస్టులను భర్తీ చేయాలని పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్.చాంద్ బాష డిమాండ్ చేశారు. శుక్రవారం పిఆర్టియు ఆధ్వర్యంలో ఆత్మకూరు తాలూకా పరిధి నందు ప్రభుత్వ పాఠశాలలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్.చాంద్ బాష మాట్లాడుతూ ఖాళీగా ఉన్న ఎంఈఓ -1 పోస్టులను కామన్ సీనియార్టీ ప్రకారం అన్ని యాజమాన్యాలు ఉపాధ్యాయులతో భర్తీ చేయాలని సూచించారు. అలా కాకుండా కేవలం ప్రభుత్వ మేనేజ్మెంట్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు దొరకని పక్షంలో అదే యాజమాన్యం పరిధిలోని స్కూల్ అసిస్టెంట్లను ఎంఈవో-1 పోస్టులను భర్తీ చేయడం సమంజసం కాదని పి ఆర్ టి యు ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. పి ఆర్ టి యు, ఆపస్



సంఘాలు సంయుక్తంగా జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ రూపొందించాలని, జిల్లా పరిషత్ యాజమాన్యం ప్రధానోపాధ్యాయులకు ఎంఈఓ, డిప్యూటీ డిఇఓ ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారులు అవలంబిస్తున్న ధోరణి ఏకపక్షంగా పరోక్షంగా ఉమ్మడి సర్వీస్ రూల్స్ కు విఘాతం కలిగించే విధంగా ఉందని ఆరోపించారు. ఇకనైనా ప్రభుత్వం తన చర్యలను వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర నాయకులు సయ్యద్ ఇబ్రహీం, రామిరెడ్డి, దామరేకుల రవి, నూర్ మహమ్మద్, హుస్సేన్ సాహెబ్, జిల్లా నాయకులు చంద్రశేఖర్, ఆత్మకూరు, పాములపాడు, కొత్తపల్లి, వెలుగోడు, మండలాల అధ్యక్ష, కార్యదర్శులు సి.ప్రదీప్ కుమార్ జి.హనుమంతు, సయ్యద్.కలిముల్లా, శ్రీనివాసులు, మొయినుద్దీన్, మహేష్, అహద్, సాంబశివుడు, హరినాథ్ బాబు, మోహన్ బాబు, మోమిన్ వలి, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ ఎంతో ఆసరా.

### మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి.

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 1 )**



దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎక్కువ పెంచి అర్హులైన వృద్ధులు, ఒంటరి మహిళలు, గీత, నేత కార్మికులకు, డప్పు కళాకారులకు, దివ్యాంగులకు, దీర్ఘకాలిక రోగులకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ప్రతి నెల ఒకటవ తేదీననే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఉమ్మడి ప్రభుత్వం ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ అందిస్తూ ఆసరా నిలుస్తుందని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు.నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని 24 వ వార్డు బైరెడ్డి నగర్ లో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్లు లబ్ధిదారులకు పంపిణి చేశారు. ఐదేళ్ల వైసీపీ జగన్ ప్రభుత్వం అర్హులైన పెన్షన్ దారులకు దశల వారిగా వెయ్యి రూపాయలు పెంచితే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగుల కు ఏకంగా రూ. 3 వేలు పెంచి నెలకు రూ. 6 వేల పెన్షన్ ఇస్తున్నారని, దీర్ఘ కాళిక రోగులు, 100 శాతం వికలత్వం ఉన్న దివ్యాంగులకు రూ. 10 వేలు, 15 వేల రూపాయల పెన్షన్ అందిస్తూ ఆ భాదిత కుటుంబాలకు టీడీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని బైరెడ్డి రాజశేఖరరెడ్డి వివరించారు. అర్హులైన ఒంటరి, వితంతు మహిళలకు, వృద్ధులకు నెలకు రూ. 4 వేల పెన్షన్ ప్రతి నెల ఒకటవ తేదీననే ఇస్తూ మేమున్నాం అన్న భరోసా ఉమ్మడి ప్రభుత్వం అందిస్తుందని, మా మంచి ప్రభుత్వంకు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పెన్షన్ దారులు, వారి కుటుంబ సభ్యులు అండగా ఉండాలనీ బైరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ డి. సుధాకర్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే జోనల్ వినియోగదారుల కన్సల్టేట్ కమిటీ మెంబర్ నాగేశ్వరావు, బి ఎస్ ఎన్ ఎల్ వినియోగందారుల సలహా కమిటీ సభ్యులు కురువ రమేష్, కౌన్సిలర్ చాంద్ బాషా, నెహ్రు నగర్ శ్రీనివాసనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# “బాబు షూరిటీ - మోసం గ్యారంటీ” కార్యక్రమం

# ప్రజలందరూ విజయవంతం చేశారు

### - వైఎస్ఆర్సిపి మదనపల్లి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్

### జకగన్ పాలన చూస్తే ఆశ వస్తుంది-బాబు మాటలు వింటే భయం వస్తుంది-వైయస్సార్ సీపీ మండల కన్వీనర్ కేశవ రెడ్డి

**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్) ఆగస్ట్ 01**
రామసముద్రం మండలంలోని పురాండ్లపల్లి, మూగవాడి,మినికి పంచాయతీలలో నిర్వహించిన “బాబు షూరిటీ ‌‌ు మోసం గ్యారంటీ” కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మదనపల్లి వైఎస్సార్సీపీ నియోజకవర్గం సమన్వయ కర్త నిస్సార్ అహమ్మద్,మండల జడ్పీటీసీ సిహెచ్ రామచంద్రా రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వైయస్సార్ సీపీ మండల కన్వీనర్ కేశవ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీలతో సహా వందకు పైగా హామీలను ప్రకటించారని అయితే అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఒక్క పథకం కూడా సరిగ్గా అమలు కాలేదని ప్రజలకు తెలియజేశారు. జడ్పిటిసి సిహెచ్ రామచంద్రారెడ్డి గారు మాట్లాడుతూ తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారని ఆడబిడ్డ నిధి పథకం ద్వారా 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 1,500 రూపాయలు,సంవత్సరానికి 18,000 రూపాయలు అందిస్తామని హామీ ఇచ్చి నీచంగా మోసగించారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో పార్టీ భేదాలు,మతం,కులం లేకుండా




అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు పేద కుటుంబాలకు ఇంటి పట్టాలు అందజేసినట్లు ఆయన గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల పేరుతో ప్రజలను మోసం చేసిందని, ఈ మోసాలను ప్రజలు గమనించాలని ఆయన తెలియపరిచారు,ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన క్యూఆర్ కోడ్‌ను ప్రజలు స్కాన్ చేసి చంద్రబాబు చేసిన మోసాల గురించి తెలుసుకోవాలని సూచించారు.వైఎస్ఆర్సిపి నాయకులు గడప గడపకు వెళ్లి జగన్ గారు ప్రవేశపెట్టిన అమ్మ ఒడి,చేయూత, ఆసరా,పింఛన్ పెంపు పథకాలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్సీపి కన్వీనర్ కేశవరెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ సెక్రటరీ గెవన్న,జెడ్పిటిసి సిహెచ్ రామచంద్రారెడ్డి, ఎంపీపీ కుసుమకుమారి,వైస్ ఎంపీపీ




రమణారెడ్డి,మూగవాడి ఎంపీటీసీ రాధా రెడ్డి,యూత్ ప్రెసిడెంట్ బాలాజీ, ఎంపీటీసీ ఈశ్వర్ రెడ్డి,మినికి సర్పంచ్ సుబ్బారెడ్డి, కేసి పల్లి సర్పంచ్ శ్రీనివాసులు,రెడ్డి వీరే గౌడు, రామకృష్ణారెడ్డి,పెద్ద కురప్పల్లి సర్పంచ్ రెడ్డప్ప నాయుడు,మాజీ సర్పంచ్ సుగ్నన మూర్తి,వాసు, నాగరాజు,ఆర్ నడుంపల్లి సర్పంచ్ ఆది కేశవులు, మహబూబ్ బాషా,కాప్పల్లి ఎంపీటీసీ విశ్వనాథ్,సర్పంచ్ తిప్పరాజు,ఉదయ్ శంకర్ రెడ్డి,హరి బాబు మరియు రాష్ట్రస్థాయి,జిల్లా స్థాయి మరియు మండల స్థాయి నాయకులు,కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వితంతు స్పౌజ్ పింఛన్లు మంజూరు

### ఎమ్మెల్యే దగ్గుపాటి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు



**అనంతపురం సంక్షేమం, ఆగస్టు 01 (రిపబ్లిక్ న్యూస్):** అర్బన్ నియోజకవర్గంలోని రాజీవ్ కాలనీ గ్రామ పంచాయతీలో కొత్తగా వితంతు స్పౌజ్ పింఛన్లు మంజూరయ్యాయి. ఇటీవల భర్తలు కోల్పోయి నిస్సహాయ స్థితిలో ఉన్న మహిళలు స్పౌజ్ పింఛన్ల కోసం ఎదురు చూస్తున్నారు. తాజాగా కూటమి ప్రభుత్వం ఈ పింఛన్లను రాష్ట్ర వ్యాప్తంగా మంజూరు చేసింది. అందులో భాగంగా నగరంలోని 50వ డివిజన్లలోని నాలుగు పంచాయతీలకు కలిపి 387 పింఛన్లు మంజూరు చేశారు. ప్రతి నెల వచ్చే పింఛన్ మొత్తంతో పాటు ఈసారి కొత్త పింఛన్లకు 15 లక్షల 48 వేలు అందనంగా వచ్చింది. ఈ కొత్త పింఛన్లను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు టిడిపి సీనియర్ నాయకులు లింగమయ్య స్వామి, ఎంపిటిసి రమీ జాబి, యూనిట్ ఇంచార్జ్ దాదా పీర్, నబి రసూల్, ఐటీడీపీ అశోక్, బాబు , మాజీ ఎంపీటీసీ రహీం, గ్రామ వార్డ్ మెంబెర్స్ తో పాటు ఇతర కూటమి నాయకులు, సచివాల సిబ్బందితో కలిసి నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. లబ్ధిదారులకు 4 వేల రూపాయలు అందజేశారు. కొత్తగా పింఛన్లు అందుకున్న మహిళలు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. గత కొన్ని రోజులుగా ఈ పింఛన్ల కోసం ఎదురు చూస్తున్నామని కూటమి ప్రభుత్వం ఇప్పుడు మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ 4 వేల రూపాయల పింఛన్ అందిస్తోందని. భవిష్యత్తులో కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటామని సంతోషంగా వ్యక్తం చేశారు. వీరితో పాటు అశోక్, నాగరాజు, ప్రభాకర్ రెడ్డి,ఆనంద్, వెంకటేశ్, మహమ్మద్ ఓవైసీ, రామకృష్ణ, ప్రభాకర్, రహంతుల్లా మహబూబ్ బాషా, హుస్సేన్ వలి,రాంబాబు, అల్లి ఇస్మాయిల్, గ్రామ, మహిళా, ఇతర అనుబంధ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# బ్యాంక్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ

### దొంగతనాలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలి

### మీ బ్యాంకుల సీసీటీవీ కెమెరా డేటాను క్లౌడ్ స్టోరేజ్ లో నిక్షిప్తం చేసేలా చర్యలు తీసుకోవాలి

### అత్యవసర కాల్స్ నంబర్లు, మీ బ్యాంకులకు సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్లను స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలి

### నేర నియంత్రణే లక్ష్యంగా పోలీస్ అధికారులు బ్యాంకులను సందర్శించి భద్రతా ప్రమాణాలు తనిఖీ చేయాలి - జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల క్రైం, జులై 31, (రిపబ్లిక్ న్యూస్):**
బ్యాంకుల భద్రతా ప్రమాణాల పై జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా జిల్లాలోని అన్ని బ్యాంకుల మేనేజర్లతో శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని మీటింగ్ హాల్ నందు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాలలో, మధ్యప్రదేశ్,హర్యానా, తమిళనాడు పలు రాష్ట్రాలలో జరిగిన బ్యాంక్ దొంగతనాల గురించి తెలియజేస్తూ అలాంటి సంఘటనలు నంద్యాల జిల్లాలో జరగకుండా బ్యాంక్ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. ప్రతి బ్యాంకు అధికారులు మీ బ్యాంకు ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, చుట్టుపక్కల పరిసరాలు కనిపించేలా సీసీటీవీ కేమరాలను అమర్చడమే కాకుండా ఏటీఎం ల వద్ద 24%ఇ%7 పనిచేసే డే అండ్ నైట్ రికార్డు అయ్యే దృశ్యం స్పష్టంగా కనపడేలా అత్యాధునిక హెచ్.డి కెమెరాలను అమర్చుకోవాలి.వాటి డేటా క్లౌడ్ స్టోరేజ్ లో నిక్షిప్తం చేసుకునేలా చర్యలు తీసుకోవాలి. నగదు రవాణా సమయంలో శిక్షణ పొందిన లైసెన్స్ కలిగిన ఆయుధం ఉన్న గార్డులను నియమించాలన్నారు. బ్యాంకు అనుసంధానంగా పనిచేసే గార్డు నుండి సిబ్బంది వరకు వారి వివరాలు తెలిసి ఉండాలి. మీ బ్యాంక్ నందు అత్యవసర కాల్ నెంబర్లు, సైబర్ క్రైమ్ కు సంబందించిన హెల్ప్ లైన్ నెంబర్లను స్పష్టంగా ప్రదర్శించాలి. ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు నియమించబడిన బ్యాంకు అధికారులకు,




సంబందిత పోలీసు స్టేషన్ కు కాల్ చేసే సౌకర్యంతో కూడిన భద్రతా అలారం వ్యవస్థ ను ఏర్పాటు చేసుకోవాలి. సెక్యూరిటీ, ఫైర్ సెక్యూరిటీ పరికరాల పనితీరును క్రమం తప్పకుండా తనిఖీ చేసుకోవాలి. బ్యాంకు ఉద్యోగులకు, ప్రీమియం కస్టమర్లకు తరచుగా శిక్షణా తరగతులు, మాక్ డ్రిల్స్ ద్వారా భద్రత యొక్క వివిధ అంశాలపై అవగాహన కల్పించాలి. కొందరి ఖాతాదారుల ఖాతాలలో అతి పెద్ద మొత్తాలలో లావాదేవీలు జరిగినప్పుడు బ్యాంకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరగాళ్ల గురించి ఖాతా దారులను అప్రమత్తం చేయాలన్నారు. లోన్ యాప్స్ , ఫిషింగ్ ఈమెయిల్స్, ఓటిపి ఫ్రాడ్స్, ఏపీకే ఫైల్స్, డిజిటల్ ఫ్రాడ్స్, ఇన్వెస్టిమెంట్ ఫ్రాడ్స్ గురించి ఖాతాదారులకు బ్యాంకులలో హెచ్చరిస్తూ సైబర్ మోసాల గురించి తెలియజేస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించాలన్నారు. జిల్లాలోని పోలీసు అధికారులందరూ మీ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్యాంకులను నెలకు ఒక్కసారైనా సందర్శించి సెక్యూరిటీ పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి బ్యాంక్ అధికారులతో మాట్లాడాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే తక్షణ సహాయం కొరకు 1930 టోల్ ఫ్రీ నెంబర్ తో పాటు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 1800222242, ఐడిబిఐ బ్యాంక్ 18002094324, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ 18004252045, కెనరా బ్యాంక్ 18001030, హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ 18002600, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 18001234, ఐసిఐసి బ్యాంక్ 18002662, బ్యాంక్ ఆఫ్ ఇండియా 18001031906 ఈ బ్యాంకుల యొక్క టోల్ ఫ్రీ నంబర్ల ద్వారా కూడా సహాయం పొందవచ్చు.

# మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడు

# చొరవతో వెలిగిన లైట్లు

**రాయికల్. ఆగస్టు 01.( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లారాయికల్ పట్టణంలోని 8వ వార్డులో విశ్వశాంతి స్కూల్ ఎదుట ఉన్న హైమాస్ లైట్లు రాకపోవడంతో గత నాలుగు రోజుల క్రితం( రిపబ్లిక్ న్యూస్ )లో వచ్చిన శీర్షిక చదివినా అధికారులు. వెంటనే హైమాస్ లైట్లు పెట్టించడం జరిగింది. అ వార్డు ఇంచార్జ్ కడకుంట్ల నరేష్ ,7వ వార్డు ఇంచార్జ దువ్వాక రాజరెడ్డి గార్లు మున్సిపల్ కమిషనర్ కి చెప్పగానే సాయంత్రం లోపు చేయించారు ఈ కార్యక్రమంలో కడకుంట్ల నరేష్,దువ్వాక రాజరెడ్డి,బొద్దుల శివ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ గారికి అక్కడి కాలనీవాసులు విద్యార్థిని విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.



# శిథిలా వ్యవస్థలో చేరినటువంటి సాంఘిక సంక్షేమ

# హాస్టళ్లకు నూతన భవనాలను ఏర్పాటు చేయాలి

### హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి -ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎస్సీ హాస్టల్ సందర్శించిన ఎమ్మెస్ ఎఫ్ మంత్రి సుదర్శన్

**అనంతపురం సంక్షేమం, ఆగస్టు 01 (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంత్రి సుదర్శన్ చేశారని తెలిపారు. ఈ సందర్భంగాఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి సుదర్శన్ మాట్లాడుతూ .. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్లో మూతపడ్డాయని, మూతబడిన హాస్టల్లో వెంటనే తెరవాలని డిమాండ్ చేశారు. చాలా హాస్టల్లో శిథిలా వ్యవస్థలోకి చేరాయి. వాటి మరమ్మతులు చేయాలని, పూర్తిగా పాడుబడిన హాస్టల్ లను నూతన భవనాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్లో చదువుతున్నటువంటి విద్యార్థులకు మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ గురుకుల కస్తూర్బా పాఠశాలలో సీట్ల సంఖ్యను



పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు ట్రంకు పెట్టలు ఇవ్వాలని అదేవిధంగా చాలా హాస్టల్లో విద్యార్థులకు కనీసం స్నానపు గదులుగాని టాయిలెట్స్ కూడా లేకుండా ఉన్నాయన్నారు. గత ప్రభుత్వంలో నాడు నేడు కింద ప్రభుత్వ హాస్టల్లో ప్రహరీ గోడలు మరమ్మతుల కోసం పనులు ప్రారంభించినప్పటికీ అవి పూర్తి కాకుండా మధ్యలోనే వదిలివేశారని తక్షణమే ఆ పనులు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్టల్లో మెస్ చార్జీలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందక ప్రభుత్వ హాస్టల్లో ఉంటున్న వార్డెన్లు చాలా ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందాలంటే మెస్ బిల్లులు మంజూరు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న మెస్ బిల్లులు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్టల్లో సమస్యలపై రాప్తాడు నియోజకవర్గం ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షుడు సాకే నరసింహులు, ఎం ఆర్ పి ఎస్ యువసేన అధ్యక్షుడు రాళ్లపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# కొత్తగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా వితంతు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న వేంపెంట గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ

**పాములపాడు ఆగస్టు-1 రిపబ్లిక్ న్యూస్:-**మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పరిపాలనలో మన నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాంద్ర.శివానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయ సూర్య ల ఆదేశాల మేరకు వేంపెంట గ్రామంలో జరిగిన కొత్తగా మంజూరైన స్పౌజ్ ఎన్టీఆర్ భరోసా వితంతు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ టేకూరి.రామ సుబ్బమ్మ, గ్రామ నాయకులతో, సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బి.నాగ లక్ష్మమ్మ, జె.రత్నమ్మ,మాజీ వైస్ ప్రెసిడెంట్ బి.సత్యరాజు,రమేష్ రెడ్డి,యువ రాజు,బొమ్మ రాజేష్, బోనపల్లె.వినయ్ భాస్కర్,నాగేశ్వర రావు నాయక్,శేఖర్ గౌడ్, మొగిలి శ్రీను,రాజు,వార్డు మెంబర్లు,గ్రామ సచివాలయ సిబ్బంది,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# పారా సైక్లింగ్ లో అంతర్జాతీయ పతకాలు సాధించిన నంద్యాల దివ్యాంగ క్రీడాకారుడు ఆర్షద్

. అభినందించి సత్కరించిన మంత్రి ఫరూక్

. థాయిలాండ్ లో జరిగిన అంతర్జాతీయ పారా సైక్లింగ్ లో 12 స్వర్ణ పతకాలు సాధించిన అర్షద్

ప్రపంచ పారా సైక్లింగ్ ర్యాంకింగ్ లో ప్రథమ స్థానానికి చేరుకున్న అర్షద్.

**నంద్యాల ఆగస్టు 1(రిపబ్లిక్ న్యూస్) :**
థాయిలాండ్ లో చియాంగ్ మయి నగరంలో జూలై నెలలో యూనియన్ సైక్లింగ్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో థాయిలాండ్ పారా సైక్లింగ్ అసోసియేషన్ నిర్వహణలో జరిగిన రెండవ లానా పారా సైక్లింగ్ కప్ ఛాంపియన్ షిప్ లో ఆదిత్య మెహతా ఫౌండేషన్ తరపున పాల్గొన్న నంద్యాల దివ్యాంగ పారా సైక్లింగ్ క్రీడాకారుడు వివిధ కేటగిరీలలో ట్రాక్ మరియు రోడ్డు సైక్లింగ్ పోటీలలో 12 బంగారు పతకాలు సాధించాడు. అర్షద్ ఈ విజయాలతో ప్రపంచ పారా సైక్లింగ్ ర్యాంకింగ్ లో ప్రథమ స్థానానికి చేరుకున్నాడు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ నిర్వహణలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ క్యాంప్ ఆఫీసులో జరిగిన అభినందన కార్యక్రమంలో మంత్రి ఫరూక్ అర్షద్ ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ అర్షద్ చిన్నతనంలో ప్రమాదంలో కాలు కోల్పోయినప్పటికీ క్రీడల పట్ల మక్కువతో వివిధ క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం నంద్యాలకు, రాష్ట్రానికి గర్వకారణం అన్నారు. అర్షద్ సాధించిన విజయాలు దివ్యాంగులకు స్ఫూర్తిదాయకమన్నారు. చిన్నప్పటి నుండి అర్షద్ ను డాక్టర్ రవి కృష్ణ ప్రోత్సహించాడని అభినందించారు. రాష్ట్ర నూతన క్రీడా విధానంలో




నంద్యాల కు చెందిన అంతర్జాతీయ పారా సైక్లింగ్ ఛాంపియన్ అర్షద్ ను సత్కరిస్తున్న మంత్రి ఫరూక్. చిత్రంలో జిల్లా పారాస్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, తెలుగుదేశం పార్టీ నంద్యాల అధ్యక్షులు ఖలీల్ తదితరులు.

అంతర్జాతీయ పతకాలు సాధించిన క్రీడాకారులు, దివ్యాంగ క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించబడ్డాయని, అర్షద్ ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దగ్గరికి తీసుకువెళ్లి మంచి ఉద్యోగం రావడానికి సహకరిస్తానన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ అర్షద్ పారా సైక్లింగ్ లోనే కాకుండా, పర్వతారోహణలో మౌంట్ భగీరథి అధిరోహించాడని, అదేవిధంగా స్విమ్మింగ్, బాడీ బిల్డింగ్, వీల్ చైర్ ఫెన్సింగ్, ఆర్చరీ వంటి క్రీడలలో కూడా రాష్ట్ర జాతీయ స్థాయిలో పతకాలు సాధించి ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచాడని అన్నారు. అర్షద్ మాట్లాడుతూ ఈనెల బెల్జియంలో జరగనున్న ప్రపంచ రోడ్డు సైక్లింగ్ ఛాంపియన్ షిప్ లో పాల్గొనడానికి వెళ్తున్నానని తెలిపాడు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల అధ్యక్షుడు ఖలీల్ మనియార్, తెలుగుదేశం పార్టీ నాయకుడు జిలాని, అర్షద్ తండ్రి ఇస్మాయిల్ పాల్గొన్నారు.

# కూడు గూడు లేక గిరిజనుల అవస్థలు

**గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి.....వడిత్యా శంకర్ నాయక్**

**తిరుపతి ప్రెస్ క్లబ్ లో గిరిజన ప్రజా చైతన్య యాత్ర వాల్ పోస్టర్ల ఆవిష్కరణ**

**గిరిజన హక్కుల పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి...**

**తిరుపతి ఆగస్టు 1( రిపబ్లిక్ న్యూస్) :**
స్వతంత్రం వచ్చి నేటికీ 78 సంవత్సరాలు కావస్తున్న కూడు గూడు లేక గిరిజనులు నానా అవస్థలు పడుతున్నారని,రాష్ట్రంలోని మైదాన ప్రాంత గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించి, గిరిజన హక్కుల పరిరక్షణకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్లో గిరిజన ప్రజా చైతన్య యాత్ర వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.
దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్న నేటికీ రాష్ట్రంలోని లక్షలాదిమంది గిరిజనులకు కనీసం కూడు గూడు నీడ లేక పరితపిస్తున్నారని, ఇప్పటికీ రేషన్ కార్డు, ఆధార్ కార్డు లేక దుర్భరమైన జీవితాలు జీవిస్తున్నారని అన్నారు. ఆధార్ కార్డు లేకపోవడం వల్ల ప్రభుత్వ సంక్షేమ పాలాలకు దూరం అవుతున్నారని అన్నారు. అంతేకాకుండా గిరిజన జాతీ అభివృద్ధికి ప్రతి



ఏటా ప్రభుత్వాలు కేటాయించే కోట్లాది రూపాయలు నిధులను దారి మళ్లించకుండా వినియోగించబడాలంటే చట్టసభలలో గిరిజనుల తరపున ప్రాతినిత్యం వహించే వ్యక్తి ఉండాలన్నారు. అందుకొరకై మన హక్కుల సంరక్షణ కొరకై సంకటితంగా మనమంతా కలిసికట్టుగా ఐక్యమత్యంతో ఉద్యమించాలన్నారు.
రాష్ట్రంలోని గిరిజనులకు రాజకీయంగా మన్యం ప్రాంతాలకు పరిమితం చేయటం వలన మైదాన ప్రాంత గిరిజనులకు గత 58 సంవత్సరాలుగా జరగవలసిన అన్యాయం భారీగా జరిగిపోయిందన్నారు. ఇకనైనా మేలుకొని మన హక్కులను కాపాడుకునేందుకు కృషి చేయాలన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా ఎస్టీ జాబితాలోకి ఇతర కులాలను చేర్చే ప్రతిపాదనను తీసుకోరాటం చాలా బాధాకరంగా ఉందన్నారు. అభివృద్ధికి నోచుకోక ఇప్పటికీ దిక్కులేని స్థితిలో గిరిజన ప్రజానీకం జీవిస్తున్నారనే విషయాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రహించాలన్నారు.
1962 నుండి 67 వరకు చట్టసభలకు నిర్వహించిన ఎన్నికల్లో జిల్లాలను ఒక యూనిట్గా తీసుకొని రిజర్వేషన్ అందించడం వలన మైదాన ప్రాంతాల్లో అప్పటి ఎన్నికల్లో పాల్గొనే అవకాశం ఉండేది. మైదాన ప్రాంతాల్లో కదిరి, కావలి, మాచర్ల, జగ్గయ్యపేట నాలుగు అసెంబ్లీ స్థానాలకు రిజర్వేషన్ కల్పించి చట్టసభలో ప్రాతినిత్యం వహించారు కానీ 1967లో ప్రభుత్వ పాలన విధానాల్లో జరిగిన మార్పుల వలన జిల్లా యూనిట్ తీసుకోకుండా రాష్ట్ర యూనిట్ గా తీసుకోవడం వలన ఏజెన్సీ ప్రాంతాలకే మాత్రమే గిరిజన రిజర్వేషన్ నియోజకవర్గం పరిమితమయ్యాయి. అలా చేయడంతో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.
2026 సంవత్సరంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలో శాసనసభ స్థానాలు 175 నుంచి 225 పెంపునకు కొత్తగా ఏర్పాటు కానున్న ఆ నియోజకవర్గాలలో రాష్ట్ర జనాభాలో సగ భాగంగా ఉన్న మైదాన ప్రాంత గిరిజనులకు సామాజికంగా, ఆర్థిక, రాజకీయ ఉద్యోగ రంగాలలో ప్రాతినిత్యం లభించేలా మనమందరం పోరాడవలసిన సమయం ఆసన్నమైందన్నారు. జాతి భవిష్యత్తు కోసం, అభ్యున్నతి కోసం, జాతీ వెలుగు కోసం, ఉద్యమ బాట మొదలుపెట్టి ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమాన్ని ప్రతి గిరిజన ప్రాంతాల్లో చేరేలా పోరాడాలన్నారు. అనంతరం రౌండ్ టేబుల్ సమావేశంలో సంఘీభావం తెలిపి ప్రజా చైతన్య యాత్ర వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, జిపిఎస్ యువజన అధ్యక్షుడు హనుమంతు నాయక్, చిత్తూరు జిల్లా అధ్యక్షుడు ఎండి మంజు కుమార్ నాయక్, తిరుపతి జిల్లా అధ్యక్షులు తేజ నాయక్, పి శ్రీనివాసరావు,

## ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించిన బాలుడిని రక్షించిన బండిఆత్మకూరు పోలీసులు



**నంద్యాల క్రైం, ఆగస్టు1, (రిపబ్లిక్ న్యూస్):** బండి ఆత్మకూరు సబ్ ఇన్స్పెక్టర్ జగన్ మోహన్, పరమటూరు సంతజూటూరు గ్రామ సందర్శన నిమిత్తం వెళుతూ ఉండగా పరమటూరు గ్రామ సమీపంలోని పిక్ ఆఫ్ ఆనకట్ట వద్ద చేపలు పట్టడానికి వచ్చిన కొంతమంది వ్యక్తులు ఒక చిన్న పిల్లవాడు ఆనకట్టపై అనుమానాస్పదంగా సంచరించుచున్నాడని సబ్ ఇన్స్పెక్టర్కి సమాచారం అందించడంతో రాబడిన సమాచారం మేరకు సబ్ ఇన్స్పెక్టర్ అప్రమత్తమై వెంటనే ఆనకట్ట వద్దకు చేరుకొని ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించిన బాలుడిని రక్షించడం జరిగింది. అనంతరం సబ్ ఇన్స్పెక్టర్ సదరు బాలుడిని విచారించగా తన పేరు బద్రి అని కడమలకాల్వ గ్రామమని తండ్రి శివలింగం చనిపోయినాడని ,ఈర్నపాడు పాఠశాల నందు ఆరో తరగతి చదువుతున్నాడని, తల్లి స్కూల్ కి వెళ్ళమని గట్టిగా మందలించడంతో చనిపోదామని పరమటూరు పిక్ అప్ ఆనకట్ట వద్దకి వచ్చి చనిపోవాలనుకున్నానని తెల్పడం జరిగింది. అనంతరం సదరు గ్రామంలోని వారికి సమాచారం అందించి తల్లి కూలిపనికి వెళ్లడంతో పిల్లవాడిని వారి బంధువులకి అప్పగించడం జరిగింది.

## పోలీసుల చాక సత్యంతో ఫోన్ రికవరీ

**రాయికల్ ఆగస్టు1, (రిపబ్లిక్ న్యూస్):**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట శివారులో ఇటీవల జరిగిన మొబైల్ దొంగతనానికి సంబంధించి రాయికల్ పోలీసులు తక్షణ స్పందనతో దొంగను పట్టుకొని. దొంగలించిన స్మార్ట్ ఫోన్ బాధితునికి తిరిగి అప్పగించారు. కచ్చుకాయల గంగారెడ్డి అనే రైతు తన వ్యవసాయ తోటలో పనిచేస్తుండగా. గుర్తుతెలియని వ్యక్తి ఒక బైక్ పై వచ్చి ఆయన ఎక్సెల్ బైకు లోపల పెట్టిన మొబైల్ ఫోను అపహరించాడు. ఘటన అనంతరం గంగారెడ్డి వెంటనే కృష్ణంపేట తాజా మాజీ సర్పంచ్ జాన్ స్వరూప గోపి. ఉప సర్పంచ్ చింతల పెల్లీ రాజేశ్వర్ రెడ్డి. ఆకుల శ్రీనివాసులను సంప్రదించాడు. వారు రాయికల్ పోలీస్ స్టేషన్లో కలిసి ఎస్సై కి ఫిర్యాదు చేయగా. పోలీసులు వెంటనే స్పందించి నిందితుడిని అరెస్టు చేసి ఫోను రికవరీ చేశారు. శుక్రవారం గంగారెడ్డికి స్మార్ట్ ఫోన్ ఎస్సై సుధీర్ రావు అధికారికంగా తిరిగి అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ తంగెళ్ల రమేష్. కోలా కుమార్. గ్రామ పెద్దలు నాయకులు అందరూ కలిసి రాయికల్ ఎస్సై కి కృతజ్ఞతలు తెలిపారు. చూపిన సమర్థతకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.




## పాఠశాలలకు విద్యాశాఖ మార్గదర్శకాలు

**జిల్లా విద్యాశాఖధికారి కర్నూలు.**

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 01 (రిపబ్లిక్ న్యూస్)**
జిల్లా లోని అన్ని పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులకు తెలియజేయడం ఏమనగా రాష్ట్రంలోని అన్ని పాఠశాలలలో నియమిత క్రమం, భద్రత మరియు విద్యా పర్యావరణం కాపాడేందుకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ క్రింది మార్గదర్శకాలు విడుదల చేశారు. పాఠశాలలలో ప్రవేశంపై ఆంక్షలు:తల్లిదండ్రులు మరియు పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు తప్ప, ఇతరులు ఎవ్వరూ పాఠశాల ఆవరణలోకి ప్రవేశించరాదు. విరాళాలు లేదా ఇతర పదార్థాలు అందించవలసిన సందర్భంలో, వాటిని నేరుగా ప్రధానోపాధ్యాయులకు అప్పగించాలి. విద్యార్థులతో మట్లాడడం, తరగతులలోకి ప్రవేశించడం కఠినంగా నిషేధించబడినది. విద్యార్థులతో ఫోటోలు తీయడం పూర్తిగా నిషేధించబడినది.



**ఫిర్యాదుల పరిష్కార విధానం:**
అన్ని ఫిర్యాదులు, అభ్యర్ధనలు సంబంధిత పరిపాలనా కార్యాలయానికి మాత్రమే ఇవ్వాలి.
బాహ్య వ్యక్తులులేదా సంస్థలతో పాఠశాల ప్రాంగణములో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు నేరుగా మాట్లాడరాదు.

**రాజకీయ చిహ్నాల నిషేధం:**
రాజకీయ పార్టీలకు సంబంధించిన జెండాలు, కండువాలు, పోస్టర్లు, బ్యానర్లు లేదా రాజకీయ విధానాలకు సంబంధించిన ఏవైనా పాఠశాల ఆవరణలో ప్రదర్శించడం పూర్తిగా నిషేధించబడినది.
కావున ఈ మార్గదర్శకాలను ఉప విద్యాధికారులు మరియు మండల విద్యాధికారులు తక్షణమే తగిన చర్యల ద్వారా అన్ని పాఠశాలలు అనగా అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలకు తెలియజేయలాని, వాటిని అమలు చేయాలని, పర్యవేక్షించాలని డైరెక్టర్ ఆదేశించారు. ఏవైనా ఉల్లంఘన జరిగినచో శాఖపరమైన చర్యలు తీసుకోనబడును.

# 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించండి

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల, ఆగస్టు 01( రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలో ఈనెల 15వ తేదీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో 79,వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... నంద్యాల పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 79,వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటినుండే ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలందరిలో దేశభక్తి భావాలు పెంపొందించేలా స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను చేయాలన్నారు. కళాశాల మైదానాన్ని ఆకర్షణీయమైన రీతిలో తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి, ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. జాతీయ పతాక ఆవిష్కరణ, సాయుధ దళాల మార్చ్ ఫాస్ట్, వేదిక, బ్యాక్ డ్రాప్, విఐపి సీటింగ్ తదితర ఏర్పాట్లపై ప్రత్యేక చొరవ చూపాలని ఆర్డీఓ, పోలీసు అధికారులను ఆదేశించారు. దేశభక్తి ఉట్టిపడేలా మూడు కల్చరల్ ప్రోగ్రాములు మాత్రమే ఏర్పాటు చేయాలని డిఇఓను ఆదేశించారు. విద్యార్థులకు నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేకంగా వాటర్ బాటిల్స్ కు స్టాల్ ఏర్పాటు చేయాలన్నారు. ఆర్డీవో మున్సిపల్ కమిషనర్ల సమన్వయంతో పట్టణంలో బ్యూటిఫికేషన్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించాలన్నారు. వ్యవసాయం, డిఆర్డిఏ, హౌసింగ్, వైద్యం, డ్వామా,



వ్యవసాయ అనుబంధ రంగాలు, సంక్షేమం తదితర అన్ని సంక్షేమ శాఖలు అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శనలో అత్యంత జాగ్రత్తలు తీసుకుంటూ ఆకర్షణీయంగా అందరినీ ఆకట్టుకునేలా ఉండాలన్నారు. అలాగే ఆయా శాఖలు ఎగ్జిబిషన్ స్టాల్స్ ను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. వేడుకల నిర్వహణకు సంబంధించి అధికారులకు అప్పగించిన విధులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లా అభివృద్ధిపై సందేశ బుక్‌లెట్‌ను సిద్ధం చేయాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధులకు, జిల్లా ప్రజాప్రతినిధులకు, అధికారులకు వేర్వేరుగా సీటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆర్డీఓను సూచించారు. ఆహ్వాన పత్రికలను ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులకు ప్రతి ఒక్కరికి రెండు రోజులు ముందుగానే పంపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాల జారీకి జాబితాను సిద్ధం చేయాలని డిఆర్ఓ ను ఆదేశించారు.
పార్కింగ్ సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు.
ఈ సమావేశంలో డిఆర్ఓ, వివిధ శాఖల జిల్లాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ పద్మావతి**

**నంద్యాల ఆగస్టు 1( రిపబ్లిక్ న్యూస్) :**
శుక్రవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో ఉదయం జరిగినటువంటి బాలల సమస్యలు, విద్యాహక్కు చట్టం 2009 , బాలల న్యాయ చట్టం 2015, ఫోక్సో చట్టం 2012 మరియు బాలల హక్కుల చట్టం 2005 పై జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి విద్యాశాఖఅధికారులు, ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి , స్త్రీ సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ అధికారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి.పద్మావతి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ , గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ , ప్రైవేట్, గవర్నమెంట్ స్కూల్ హెడ్మాస్టర్లు, మండల విద్యాధికారులు, గవర్నమెంట్ %డ% ప్రైవేట్ ఇంటర్మీడియట్ కాలేజీలు యాజమాన్యాలు పాల్గొన్నారు. పద్మావతి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ , ప్రైవేట్ స్కూళ్లలో ప్రహరీ క్లబ్బులు, చిల్డ్రన్స్ కమిటీలు , కంప్లైంట్ బాక్సు, ఈగల్ క్లబ్స్, ఆంటీ ర్యాగింగ్ కమిటీస్ , ప్రొటెక్షన్ కమిటీ, యువ, శక్తి కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. 1986లో బాలల హక్కుల కోసం 188 దేశాలు సభ్య దేశాలు ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో యు ఎన్ సి ఆర్ సి




ఆమోదించారు. అందులో మన భారతదేశం కూడా పిల్లల హక్కులకు భంగం వాటిల్లకుండా , వారి పరిరక్షణ, శ్రేయస్సు , భద్రత రక్షణ %డ% సంరక్షణను కాపాడుతామని యు ఎన్ సి ఆర్ సి ఆమోదించడం జరిగింది మొట్టమొదటిగా 2000 సంవత్సరంలో బాలల న్యాయ చట్ట అమల్లోకి రావడం అయినది. ఈ చట్ట ప్రకారం 18 సంవత్సరాల లోపు బాల బాలికల హక్కుల పరిరక్షణకు మరియురక్షణ సంరక్షణకు ప్రభుత్వ సంస్థలు , ప్రైవేట్ సంస్థలు కృషి చేయాలని ఆదేశించారు. అలాగే జిల్లాలోని అనాధ పిల్లలు తల్లిదండ్రులు చనిపోయిన పిల్లలు పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని తెలిపారు. ఎన్ సి పి సి ఆర్ మార్గదర్శకాలను అనుసరించి బాలల సంరక్షణ , పరిరక్షణను చూడాలని సాంఘిక, వెనకబడిన తరగతుల, గిరిజన హాస్టల ఎన్ సి పి సి ఆర్ మార్గదర్శకాలు పాటించాలని అందులో భాగంగా బనగానపల్లి లోని పాతబడిన వెనుకబడిన తరగతుల వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్ ను వారంలోపు అక్కడి నుంచి మార్చాలని ఆదేశించారు. మధ్యాహ్నం బాల్య వివాహలు , ఆరోగ్య మరియు పౌష్టికాహారం మరియు బాలల సమస్యలపై డి ఎం అండ్ హెచ్ ఓ సంక్షేమం, వెనుకబడిన తరగతుల సంక్షేమం , గిరిజన సంక్షేమ అధికారులు, సిడిపిఓ లు, జిల్లా బాలల సంరక్షణ విభాగము, వన్ స్టాప్ సెంటర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు పద్మావతి మాట్లాడుతూ ఫోక్సో బాధితులకు హాస్పిటల్లో ప్రత్యేక గదిని ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలో బాల్య వివాహాలు కట్టడి చేయడం ప్రతి ఒక్కరు బాధ్యతని తెలిపారు. గ్రామస్థాయిలో బాల్య వివాహాలు నిషేధ మరియు పర్యవేక్షణ కమిటీలు తప్పనిసరిగా ఏర్పాటుచేసి బాల్య వివాహాలు లేని జిల్లాగా %డ% బాలల స్నేహపూరిత జిల్లాగా మార్చాలని తెలిపారు. అలాగే ఎక్కడైనా అనాధ పిల్లలు పిల్లలు ఉన్నట్లయితే వెంటనే జిల్లాలోని బాలల సంరక్షణ విభాగానికి తెలపాలని వారి ద్వారా పిల్లలకు స్పాన్సర్షిప్ కింద నెలకు 4000 రూపాయలు అందుతాయని తెలిపారు. అలాగే ప్రతి గవర్నమెంటు ,ప్రైవేటు, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ లో పిల్లలకు హెల్త్ కార్డ్స్ ఇష్యూ చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో. ఈ కార్యక్రమంలో అదనపు సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ , డీఈవో , స్త్రీ శిశు సంక్షేమ %డ% సాధికారత అధికారిని శ్రీమతి లీలావతి దేవి డి సి పి ఓ ప్రియదర్శిని, సోషల్ వెల్ఫేర్ డిడి చింతామణి , సి డి పి ఓ లు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com